ప్రజాశక్తి

శనివారం 13 జూలై 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



మైలవరంలో నిరసన తెలుపుతున్న ఆశాలు

ఆశా వర్కర్ మృతిపై ఆగ్రహం

నిరసనకు దిగిన ఆశాలు

పలుచోట్ల ధర్నాలు, అధికారులకు వినతిపత్రాల సమర్పణ

అధికారుల నిర్లక్ష్యం కారణంగా మృతిచెందిన ఆశా వర్కర్ తోట రాధమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎన్‌టిఆర్ జిల్లావ్యాప్తంగా ఆశాలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పలుచోట్ల ధర్నాలు నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. మృతురాలి కుటుంబాలనికి రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, జ్వరంతో బాధపడుతున్న సెలవు ఇవ్వకుండా బలవంతంగా డ్యూటీ చేయించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆశాలు డిమాండ్ చేశారు. జిల్లాల్లోని తిరువూరు, వీరులపాడు, విస్సన్నపేట, నందిగామ, మైలవరం, చందర్లపాడు, గంపలగూడెం, ఎ.కొండూరు, జగ్గయ్యపేట తదితర ప్రాంతాల్లో ఆశాలు పెద్దఎత్తున పాల్గొని నిరసన తెలిపారు.

(పూర్తి వివరాలు 4వ పేజీలో)

న్యాయం చేయండి

రాధమ్మ మృతిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ సృజనకు ఆశా వర్కర్స్ యూనియన్ వినతి

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా మండల కేంద్రంమైన ఎ.కొండూరు పిహెచ్‌సిలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా మరణించిన ఆశ వర్కర్ తోట రాధమ్మ కుటుంబానికి నష్టపరహారం చెల్లించాలని, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజనకు శుక్రవారం ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సృజనను యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.కమల,



కలెక్టర్ సృజనకు వినతిపత్రం అందిస్తున్న ఎ.కమల, ఆశాలు

జిల్లా కోశాధికారి పి.శ్రీలక్ష్మి, జిల్లా నాయకులు ఇ.దుర్గా లక్ష్మీ, పి.శ్రావణి, బి.బి.లక్ష్మి, టి.హావీల కుమారి కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎ.కమల మాట్లాడుతూ ఎ.కొండూరు దళితపేటకు చెందిన రాధమ్మ అక్కడి పిహెచ్‌సిలో 18 ఏళ్లుగా పనిచేస్తోందన్నారు. అదే గ్రామ దళితపేటకు చెందిన 23 ఏళ్ల యువకుడు తీవ్ర జ్వరంతో బాధపడుతూ మరణించడంతో స్పందించిన స్థానిక పిహెచ్‌సి అధికారులు ఇంటింటి సర్వే చేయాలని అక్కడి ఆశా వర్కర్లను ఆదేశించారని, ఈ సర్వేలో మూడు రోజులు పాల్గొన్న ఆశ వర్కర్ రాధమ్మ కూడా ఈనెల 2వ తేదీ నుండి తీవ్ర జ్వరం బారినపడిందని

(మిగతా 2లో)

రీ సర్వేపై డైలమా



- 246 గ్రామాల్లో ఎల్‌పిఎంల ఆధారంగా రిజిస్ట్రేషన్లు
- మిగిలిన గ్రామాల్లో సర్వే నంబర్లే ప్రామాణికం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

రాష్ట్రంలో నూతన ప్రభుత్వం భూముల రీ సర్వేను కొనసాగిస్తుందా లేక నిలిపివేస్తుందా అనేది అంతుబట్టడం లేదు. కృష్ణాజిల్లాలో ఇప్పటి వరకు సగానికిపైగా రెవెన్యూ గ్రామాల్లో భూముల రీ సర్వే ప్రక్రియ పూర్తయింది. వీటికి సంబంధించి భూ లావాదేవీల రిజిస్ట్రేషన్లు నూతనంగా కేటాయించిన ల్యాండ్ పార్సిల్ మ్యాప్ (ఎల్‌పిఎం)ల ఆధారంగానే జరుగుతున్నాయి. తాజాగా ప్రభుత్వం మారడంతో రీ సర్వే ముందుకు సాగడంపై సందిగ్ధత నెలకొంది.

రీ సర్వేకు అవసరమైన అత్యంత ఖరీదైన ఆధునిక పరికరాలను ప్రభుత్వం అందించింది. సర్వేలో కీలకమైన 111 రోవర్లను గత ప్రభుత్వం జిల్లా యంత్రాంగానికి అందించింది. రీ సర్వేలో భాగంగా జిల్లాలో 502 రెవెన్యూ గ్రామాల్లో డ్రోన్ ఫ్లయింగ్‌ను పూర్తి చేశారు. 440 గ్రామాలకు రీ సర్వేకు అవసరమైన ఆర్థో రెక్టిపై ఇమేజ్ (ఒఆర్ఐ)లను సిద్ధం చేశారు. ఈ ఏడాది జనవరి చివరి నాటికి మూడు దశల్లో 246 గ్రామాల్లోని 2 లక్షల 34 వేల 426 ఎకరాల్లో (948.692 చదరపు కిలోమీటర్ల) విస్తీర్ణంలో భూముల రీ సర్వే పూర్తి చేశారు. ఫైనల్ ఆర్ఒఆర్‌లు సిద్ధం చేశారు. ఈ గ్రామాలకు 13 నోటిఫికేషన్ విడుదల చేశారు. 2 లక్షల 18 వేల 388 హద్దు రాళ్లను పాతారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించిన భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ లావాదేవీలన్నీ ఎల్‌పిఎంల ఆధారంగానే జరుగుతున్నాయి. 257 గ్రామాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ లావాదేవీలు పాత పద్ధతిలో రీ సర్వే నంబర్ల ఆధారంగా జరుగుతున్నాయి.

రీ సర్వే సవాళ్లు ఇలా!

గత ప్రభుత్వ హయాంలో మొదలైన ఈ రీ సర్వే ప్రక్రియలో అనేక సమస్యలు ఎదురయ్యాయి. రికార్డుల్లో ఉన్న దానికన్నా క్షేత్రస్థాయిలో తమకు రీ సర్వేలో భూ విస్తీర్ణం తగ్గిపోయిందని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. గత ప్రభుత్వంపై ప్రజల ఆగ్రహానికి ఈ రీ సర్వే ప్రక్రియ ఒక కారణంగా ఉంది. భూ యజమానుల్లో భయానికి కారణమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తున్నట్లు నూతన ప్రభుత్వం ప్రకటించింది. ఈనేపథ్యంలో నూతన ప్రభుత్వం తప్పులను సవరించి రీ సర్వేను ముందుకు తీసుకెళుతుందా లేదా అన్నది చూడాలి..

అల్ట్రాటెక్ ఘటనలో మరొకరు మృతి

మూడుకు చేరిన మృతుల సంఖ్య

వార్త మెయిన్‌లో







నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు, చెక్కు అందిస్తున్న ఎంఎల్‌ఎ తాతయ్య, నివాళులర్పిస్తున్న ఉదయభాను

రేషన్ బియ్యం అక్రమ రవాణా

- 55 టన్నుల బియ్యం, 3 లారీలు స్వాధీనం
- పది రోజుల్లోనే భారీగా పట్టుబడిన బియ్యం

ప్రజాశక్తి - తిరువూరు, ఎ.కొండూరు : కొందరు అక్రమార్కులు గురువారం రాత్రి మూడు లారీల్లో సుమారు 55 టన్నుల పిడిఎస్ రైసును అక్రమంగా తరలిస్తుండగా ఎ.కొండూరు పోలీసులు పట్టుకున్నారు. ఎ.కొండూరు మ్యాంగో మార్కెట్ యార్డ్ వద్ద 30 టన్నుల లారీని, స్పిన్నింగ్ మిల్ వద్ద 25 టన్నుల లారీని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకొని ఎ.కొండూరు పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ చల్లా కష్ణా తెలిపారు. తిరువూరు సిఐ అబ్దుల్ నబీ పర్యవేక్షణలో కేసు దర్యాప్తు చేస్తున్నారు. తిరువూరు పిడిఎస్ డిటి శ్వేత శుక్రవారం ఎ.కొండూరు వచ్చి పట్టుబడిన లారీలను పరిశీలించి, రేషన్ బియ్యమేనని నిర్ధారించారు. నిందితులపై 6ఎ కింద కేసు నమోదు చేసి లారీలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.



ఎ.కొండూరులో స్వాధీనం చేసుకున్న బియ్యం లారీ

తిరువూరు నియోజకవర్గంలో రేషన్ బియ్యం పక్కదారిపడుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. రేషన్ షాపుల ద్వారా ఎండీయూ వ్యాన్లలో పేదలకు పంపిణీ చేసే సబ్సిడీ రేషన్ బియ్యాన్ని కొందరు అక్రమార్కులు మామిడి తోటలో గుట్టుచప్పుడు కాకుండా నిల్వ ఉంచి లారీల ద్వారా కాకినాడ

(మిగతా 2లో)

మంచంపట్టిన పల్లెలు

- ఆశా వర్కర్ మృతితో ఉలిక్కిపడ్డ ప్రజలు
- ఎ.కొండూరు, పాత కొండూరు, గోపాలపురంలో విష జ్వరాలు

ప్రజాశక్తి - ఎ.కొండూరు : విష జ్వరంతో ఎ.కొండూరు మండలం పాత కొండూరుకు చెందిన వెంపాటి లక్ష్మణ మతి చెంది 15 రోజులు కూడా గడవకముందే బుధవారం ఎ.కొండూరు అంబేద్కర్ నగర్‌కు చెందిన ఆశా కార్యకర్త తోట రాధా(42) జ్వరంతో మత్యువాత పడటంతో మండల ప్రజలు ఉలిక్కిపడ్డారు. మరణించిన వీరిద్దరూ పట్టుమని పది రోజులు కూడా మంచాన పట్టిన దాఖలాలు లేవు. దీంతో పాత కొండూరు, ఎ.కొండూరు అంబేద్కర్ నగర్, గోపాలపురం గ్రామాలకు చెందిన ప్రజలు విష జ్వరాలతో వణికిపోతున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని వీరి పరిస్థితి కడు దయనీయంగా మారింది. ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవడం వీరికి తలకు మించిన భారంగా











పాత కొండూరులో జ్వరంబారిన పడిన వెంపాటి సలోమి, వెంపాటి కనకరత్నం, వెంపాటి నాగేంద్రం, వెంపాటి ప్రసన్నకుమార్, భూక్యా గోపి (గోపాలపురం)

మారింది. ఎలాంటి ఆస్తిపాస్తులు లేని వీరు కేవలం కూలి పనులపైనే ఆధారపడి జీవిస్తుంటారు. విష జ్వరాలు ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి వస్తుండటంతో ఆర్థిక స్తోమత సరిగా లేని వీరి పరిస్థితి కడు దయనీయంగా మారింది. పాత కొండూరులో నలుగురు, గోపాలపురంలో

(మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి


తిరువూరు రైస్ మిల్లులో పట్టుబడిన రేషన్ బియ్యం లారీ

రేషన్ బియ్యం అక్రమ రవాణా

పోర్టుకు అక్రమంగా తరలిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. రాజమండ్రి, తిరువూరు, నందిగామ ప్రాంతాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు కొంతమంది చిన్నచిన్న వ్యాపారుల నుండి, ఎండియు వాహన డ్రైవర్ల నుండి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి మధ్యవర్తుల సహకారంతో గుట్టుచప్పుడు కాకుండా రహస్య ప్రదేశాల్లో నిల్వ ఉంచి రాత్రివేళల్లో అక్రమంగా తరలిస్తున్నారని తెలిసింది. నందిగామ ప్రాంతానికి చెందిన వ్యాపారి గంపలగూడెం, కల్లూరు మండలాల్లో అక్రమ వ్యాపారం చేస్తుండగా, మిగిలిన ఇద్దరు తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట మండలాల్లో పోటాపోటీగా వ్యాపారం చేసున్నారని తెలిసింది. పట్టణాలు, గ్రామాల్లో ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని కిలో రేషన్ బియ్యాన్ని రూ.15లకు కొనుగోలు చేస్తున్నారని తెలిసింది. ఇలా సేకరించిన బియ్యాన్ని రాత్రి వేళల్లో అక్రమంగా తరలిస్తున్నారు. నిందితులపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చినా బెయిల్‌పై వచ్చి తిరిగి అదే అక్రమ వ్యాపారాన్ని సాగిస్తుండడంతో రేషన్ బియ్యం అక్రమ దందా ఆగడం లేదని సంబంధిత శాఖాధికారులు వాపోతున్నారు. ప్రభుత్వం అక్రమ రేషన్ బియ్యం వ్యాపారంపై ప్రత్యేక దష్టి పెట్టి అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

3న తిరువూరు రైస్ మిల్లులో 35 టన్నులు స్వాధీనం

అలాగే ఈనెల 3న తిరువూరు రాజుపేటలోని వాసవి రైస్ అండ్ ఫ్లోర్ మిల్లుపై పౌర సరఫరాల శాఖ జిల్లా సహాయక అధికారి లక్ష్మీనారాయణరెడ్డి దాడులు చేసి సుమారు 35 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ సీలు వేసి ట్యాగ్‌తో ఉన్న బియ్యం బస్తాలు ఈ రైస్ మిల్లులో దొరకడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఒక లారీని, వ్యాన్ ను, బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. చందుపై అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఇప్పటికే పలుమార్లు ఈమిల్లుపై విజిలెన్స్ జిల్లా అధికారులు దాడులు చేసి అక్రమంగా నిల్వ ఉంచిన టన్నుల కొద్దీ పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నా మిల్లు నడపడానికి అధికారులు ఎలా అనుమతి ఇస్తున్నారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తు న్నారు.

మంచంపట్టిన పల్లెలు

ఒకరు జ్వరం బారినపడ్డారు. పాతకొండూరులో వెంపాటి నాగమణి, వెంపాటి ప్రసన్న కుమారి, వెంపాటి కనక రత్నం, వెంపాటి సలోమి జ్వరాలతో బాధపడుతున్నారు. అలాగే గోపాలపురంలో భూక్యా గోపి అనే వ్యక్తి జ్వరం బారినపడ్డాడు. జ్వరపీడితులు గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆర్‌ఎంపిల వద్ద వైద్యం చేయించుకుంటూ తమ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. కాస్తోకూస్తో ఆర్థిక స్తోమత కలిగి ఉన్న వారు మాత్రం తిరువూరు, మైలవరం, విజయవాడ ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారు. ఒక్కో ఇంట్లో ఎంతమంది కుటుంబ సభ్యులు ఉంటే అంతమందికీ విష జ్వరాలు పట్టిపీడిస్తున్నాయి. వర్షాల కారణంగా దోమల బెడద ఎక్కువై విష జ్వరాలు సోకుతున్నాయి. గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో మురుగునీరు ఎక్కడికక్కడే నిల్వ ఉండి దోమలు విజంభిస్తున్నాయి. కొందరు తిరువూరు, మైలవరం ప్రాంతాల్లోని ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్నా జ్వరాలు తగుముఖం పట్టకపోవడంతో విజయవాడలోపి కార్పొరేట్ ఆస్పత్రులకు వెళుతూ వేలకు వేలు ఖర్చు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. గ్రామాల్లో జ్వర పీడితులు నానాటికీ పెరుగుతున్నా స్థానిక వైద్యాధికారులు మాత్రం జ్వరాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. నామమాత్రంగా కొన్ని గ్రామాల్లో జ్వర పీడితుల సర్వే పేరుతో వైద్యాధికారులు హడావుడి చేస్తున్నా సరైన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. వర్షాకాలం ప్రారంభమై రెండో నెల గడుస్తున్నా కనీసం ఇప్పటివరకు గ్రామాలలో అధికారులు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయలేదు. దోమల మందును పిచికారీ చేయలేదు. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు స్పందించి ఎ కొండూరు మండలంలోని గ్రామాలు, గిరిజన తండాలు, దళితవాడల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, దోమల మందును పిచికారీ చేసి జ్వరాల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించండి

బ్యాంకర్లతో కలెక్టర్ డాక్టర్ జి.సృజన



ప్రజాశక్తి - విజయవాడ : అత్యంత కీలకమైన వ్యవసాయం, పారిశ్రామిక రంగాలతోపాటు స్వయం ఉపాధి కల్పన పథకాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన బ్యాంకుల ప్రతినిధులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో లీడ్ బ్యాంక్ జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో కలెక్టర్ సృజన అధ్యక్షతన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లాస్థాయి సమీక్షా కమిటీ సమావేశం (డీఎల్‌ఆర్‌సీ) సమావేశం జరిగింది. ఈ సమావేశాలకు విజయవాడ సెంట్రల్ ఎంఎల్‌ఎ బొండా ఉమామహేశ్వరరావు, ఆర్‌బిఐ ఏజీఎం సీహెచ్ నవీన్ కుమార్, యూబీఐ డిప్యూటీ రీజనల్ హెడ్, కన్వీనర్, ఐఎస్ఎస్ మూర్తి, నాబార్డు డీడీఎం మిలింద్ చౌసాల్కర్, ఎల్‌డీఎం కె.ప్రియాంక తదితరులతోపాటు వివిధ బ్యాంకుల ప్రతినిధులు హాజరైన వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల సాధన, వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు-బ్యాంకు లింకేజీ, ఆర్థిక సాక్షరత కార్యక్రమాలు, సుస్థిర అభివద్ధి లక్ష్యాల్లో బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన అంశాల్లో పురోగతి తదితరాలపై చర్చించారు. తొలుత ఎల్‌డీఎం కె.ప్రియాంక అజెండాలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 90, సెమీ అర్బన్‌లో 122, అర్బన్-మెట్రోలో 326 మొత్తం 538 బ్యాంకు బ్రాంచులు ఉన్నట్లు తెలిపారు. మొత్తం డిపాజిట్లు, అడ్వాన్సులు, ఎస్‌హెచ్‌జీలకు అడ్వాన్సులు, కీలక బ్యాంకింగ్ సూచికల్లో పురోగతిని వివరించారు. 2023-24 ఆర్థిక సంవత్సర వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల సాధనను వివరించారు. ప్రాధాన్యతా రంగంలో 136.15 శాతం, ప్రాధాన్యేతర రంగంలో 333.91 శాతం మేర లక్ష్యాలను సాధించినట్లు తెలిపారు. మొత్తం లక్ష్యం రూ.39 వేల కోట్లు కాగా, రూ.92,651 కోట్లు (237.57 శాతం) మేర అందించినట్లు వివరించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల (ఎంఎస్‌ఎంఈ)కు సంబంధించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతిని వివరించారు. సమావేశంలో జిల్లాకు సంబంధించి నాబార్డ్ - పొటన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ (2024-25)ను ఆవిష్కరించారు. వ్యవసాయ, అనుబంధ కార్యకలాపాలకు రూ.12,611 కోట్లు, ఎంఎస్ఎంఈలకు రూ. 8,193 కోట్లు, ఎగుమతుల క్రెడిట్‌కు రూ. 93.50 కోట్లు, విద్యా రంగానికి రూ.458 కోట్లు, హౌసింగ్‌కు రూ.1,695 కోట్లు, ఇతర రంగాలకు మొత్తం రూ.24,413 కోట్లకు అంచనాలను విడుదల చేశారు. ఈసమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జీఎం డీఐసీ ఎ.సుధాకర్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

జిజిహెచ్ వద్ద వైద్యుల నిరసన

రక్షణ కల్పించాలని డిమాండ్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : వైద్యులకు రక్షణ కల్పించాలని కోరుతూ నగరంలోని ప్రభుత్వాస్పత్రి వద్ద జూనియర్ డాక్టర్లు ఆందోళన నిర్వహించారు. ఓపి సేవలను నిలిపివేసి ఆస్పత్రి ఎదుట నిరసన తెలిపారు. బుధవారం రాత్రి రోగి బంధువులు విధుల్లో ఉన్న వైద్యాడిపై చేయి చేసుకున్నారు. దీంతో జూనియర్ డాక్టర్లు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. తొలుత ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు సమ్మె నోటీసు ఇచ్చేందుకు ప్రయత్నించారు. అయితే ఆయన నోటీసును



తీసుకోలేదు. దీంతో జూనియర్ డాక్టర్లు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే బుధవారం వైద్యుడిపై చేయి చేసుకున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.

జిల్లా సమగ్రాభివద్ధి లక్ష్యంగా అడుగులు

మీడియా పరిచయ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సృజన



ప్రజాశక్తి - విజయవాడ, అర్బన్ : భౌగోళిక, సామాజిక, ఆర్థిక, సాంస్కతిక, రాజకీయ విశిష్టతలకు నిలయమైన ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తుండటం తనకు లభించిన అదష్టమని కలెక్టర్ డాక్టర్ జి.సజన అన్నారు. శుక్రవారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్‌తో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల పరిచయ కార్యక్రమం జరిగింది. మీడియా ప్రతినిధులను పరిచయం చేసుకున్న అనంతరం సృజన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర చాలా కీలకమైందన్నారు. మీడియా సూచనలు, సలహాలతో ప్రజలకు మరింత పారదర్శకంగా సేవలందించేందుకు కషిచేస్తున్నట్లు చెప్పారు. ప్రజా సంక్షేమం, అభివద్ధి లక్ష్యంగా ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా సమష్టి కషితో జిల్లాను అన్ని రంగాల్లో ముందు నిలిపేందుకు చేసే కషిలో మీడియా సహాయ సహకారాలు అవసరమని పేర్కొన్నారు.

న్యాయం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. తనకు జ్వరం వచ్చిందని, సెలవు కావాలని ఎఎన్ఎంను అడిగినా ఇవ్వలేదని, దీంతో ఆమె జ్వరంతోనే సర్వే విధులు నిర్వహించిందన్నారు. జ్వరం వచ్చిందని ఆధారం చూపితేనే సెలవు ఇస్తానని చెప్పడంతో స్థానిక పిహెచ్‌సిలో పరీక్షలు చేయించుకుంని తెలిపారు. ఆమెకు అప్పటికే చాలా నీరసంగా ఉండటంతో స్థానిక మెడికల్ ఆఫీసర్ సెలైన్ ఎక్కించి, తిరువూరు ఏరియా ఆస్పత్రికి వెళ్లాలని రిఫర్ చేశారని తెలిపారు. అక్కడ పరిస్థితి విషమించడంతో విజయవాడ తీసుకెళ్లాలని వైద్యులు సూచించారని, దీంతో అక్కడి నుండి చిన అవుటపల్లిలోని పిన్నమనేని ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధృవీకరించారని తెలిపారు. ఈ ఘటనలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇది కచ్చితంగా ప్రభుత్వ హత్యేనన్నారు. సెలవు ఇవ్వకుండా డ్యూటీలు చేయించడం, కనీసం ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకునే అవకాశం కూడా లేకపోవడం వల్లే రాధమ్మ మరణించిందని కమల ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మృతిపై విచారణ జరిపి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఆ కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, ఎకరం వ్యవసాయ భూమి ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని, అనారోగ్యంతో ఉన్న ఆశ వర్కర్లకు సెలవులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రోడ్లపై నీరు నిల్వలేకుండా చూడండి

ప్రజాశక్తి - విజయవాడ : రోడ్లపై వర్షం నీరు నిల్వ లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని విజయవాడ నగర పాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ అధికారులను ఆదేశించారు. నిరంతరం తాగునీటి పరీక్షలు చేస్తుండాలని సూచించారు. నిర్ణీత సమయంలోనే తాగునీటిని పట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



ఉచిత పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఉయ్యూరు : పల్లెల్లో సైతం పశుపోషణ నానాటికి తగ్గుతున్న పరిస్థితుల్లో పశు పెంపకం చేపట్ట వలసి న ఆవశ్యకత ఏర్పడిందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. జిల్లా పశుగణాభివద్ధి సం స్థ రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం ద్వారా కాటూరు పశువైద్యశాలలో శుక్రవారం ఉచి త పశువైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంరత పశు గ్రాస విత్తనాలు, మందులు రైతులకు అందజేశారు. శిబిరంలో 48 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు 36 పశువులకు సాధారణ చికిత్సలు, సామూహిక బాహ్య పరానజీవుల నిర్మూలన కార్య క్రమం నిర్వహించారు. గుడివాడ డివిజన్ ఉపసంచాలకుడు సి. శ్రీనివాస్, డీఎల్డీఏ ఉప సంచాలకురాలు వై. హరిత, ఎం.హరిత, స్థానిక పశువైద్య అధికారి డి. వీణ, సర్ప ంచ్ ఆశాజ్యోతి, ఎంపీటీసీ అనూష, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

పశుగ్రాస వారోత్సవాలు

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని భూషణ గుళ్ళలో పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు యలమర్రు డాక్టరు జి. వి.నరసింహారావు ఆధ్వర్యంలో పశుగ్రాసా వారోత్సవాల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా పశువులకు సంబంధించిన సందేహాలను రైతులకు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యధికారి హెచ్. జయంత్, వెంకటేశ్వరరావు, కె. ఆదినారాయణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-గన్నవరం : నియోజవర్గంలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన వివిధ శాఖల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో పారిశుద్ధంపై ప్రత్యేక దష్టి పెట్టాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగు నీరు అందించాలని అలానే ప్రజారోగ్యం పట్ల బాధ్యతగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును కొనసాగించాలని వినతి

ప్రజాశక్తి-మోపిదేవి/అవనిగడ్డ : గత వైయస్సార్ ప్రభుత్వం ఆపివేసిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని పథకాలను తిరిగి ప్రారంభించాలని జీవో నెంబర్ 1214 రద్దు చేసి సంక్షేమ బోర్డు కొనసా గించాలని భవన నిర్మాణ కార్మికులు సంఘం నాయకులు శుక్రవారం స్థానిక శాసనసభ్యులు మండల బుద్ధ ప్రసాద్‌ను కలిసి మొరపెట్టుకున్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పరిష్కారం కోరుతూ వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో అవనిగడ్డ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అన్నపరెడ్డి నాగేశ్వరావు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, చల్లపల్లి మండలం జిల్లా కమిటీ సభ్యులు ముత్యాల రామకష్ణ, మోపిదేవి మండలం బిల్డింగ్ వర్కర్స్ కార్యదర్శి చిరువెళ్ల రాజశేఖర్, భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఎంఎల్ఎకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

రోడ్డు భద్రతపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - గుడివాడ : వాహనం నడిపే ప్రతి వ్యక్తి తప్పనిసరిగా లైసెన్స్ కలిగి వుండాలని టూ టౌన్ ఎస్ఐ పి. నాగరాజు తెలిపారు. శుక్రవారం గుడివాడ ఎజికె స్కూల్ లో 2 టౌన్ పోలీసు వారిచే రోడ్డు భద్రత నిబంధనలు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టూ వీలర్ వాహనం నడిపే వారు విధిగా హెల్మెట్, ఫోర్ వీలర్ వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలియపరుస్తూ, ప్రతి ఒక్కరూ మోటారు వాహనాల చట్టాలను గౌరవించి, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో గుడివాడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్వామి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రూ 5.24 కోట్లతో డ్రైనేజీ, పంట కాల్వల మరమ్మతులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గంలో రూ 5.24 కోట్లతో యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీలు పంట కాలువల మరమ్మత్తులు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ 2.94 కోట్లతో 13 డ్రైనేజీ పనులు 2.30 కోట్లతో 11 పంట కాలువల పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. రెండు పాయింట్ మూడు సున్నా కోట్లతో నాగాయలంక సౌత్ ఛానల్ మందపాకల ఛానల్ ఈస్ట్ ఛానల్ కేఈబీ కెనాల్ 9వ నెంబర్ పెదయాత్ర ఛానల్1, 2,3, 4, 5 నెంబర్ల కాలువల మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 2.94 కోట్లతో చల్లపల్లి ఘంటసాల పైడి మొక్కల పరిధిలోని గుండేరు మేజర్ డ్రైనేజీ, చల్లపల్లి మండల పరిధిలోని చిల్లల వాగు, బండ్రేవుకోడు, మంగళవాని సింకు, అవనిగడ్డ పరిధిలోని రత్నకోడు, కోడూరు పిట్టలంక డ్రైనేజ్, అవనిగడ్డ మండల పరిధిలోని వీరన్న అలుగు మీడియం డ్రైనేజ్, కోడూరు పరిధిలోని రత్నకోడు మేజర్ డ్రైనేజీ లింగన్నకోడు డ్రైనేజీ, నాగాయలంక న్యూ కమ్మనమోల డ్రైనేజీ ఉప్పు కాలవ మరమ్మత్తులు అభివద్ధి చేపట్టనున్నట్లు బుద్ధ ప్రసాద్ తెలిపారు.

18 నుంచి కుష్టు వ్యాధిపై సర్వే

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కుష్టు వ్యాధి ఇంటింటి సర్వే ఈనెల 18వ తేదీ నుండి ఆగస్టు 2 వరకు మండలంలో అన్ని గ్రామాల్లో నిర్వహించనున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ నాయక్ తెలిపారు. కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైకో బ్యాక్టీరియం లేప్రే అను బ్యాక్టీరియా వలన వస్తుందని, ఈ క్రిములు తుమ్మడం వలన, తగ్గడం వలన గాలి ద్వారా వ్యాప్తి చెందుతాయని తెలిపారు. వ్యాధి లక్షణాలు కనిపించుట 5 నుండి 7 సంవత్సరాలు పట్టవచ్చని తెలిపారు. కుష్టు వ్యాధి లక్షణాలు తెలుసుకోవడానికి స్వీయ పరీక్ష నిర్వహించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ వెంకటాద్రి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రుణాల లక్ష్య సాధనకు బ్యాంకులు కృషి చేయాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : 2024- 25 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక తదితర ప్రాధాన్యత రంగాలు, నాన్ ప్రయారిటీ సెక్టర్ కింద మొత్తం 7.52 లక్షల మందికి రు.20,390 కోట్ల రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ బ్యాంకు అధికారులకు సూచించారు. వివిధ బ్యాంకుల నియంత్రణాధికారులతో జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం కలెక్టరేట్ లోని మీకోసం సమావేశపు హాలులో జరిగింది. ఈ సమావేశంలో 2024 -25 ఆర్థిక సంవత్సరానికి కృష్ణాజిల్లా వార్షిక రుణ ప్రణాళిక కలెక్టర్ విడుదల చేశారు.2024- 25 సం. జిల్లాలో వ్యవసాయ పారిశ్రామిక తదితర ప్రాధాన్యత రంగాలు, నాన్ ప్రయారిటీ సెక్టర్ కింద మొత్తం 7.52 లక్షల మందికి రు.20,390 కోట్ల రుణాలు మంజూరు చేయాలని వార్షిక రుణ ప్రణాళికలో పేర్కొన్నారు. ఇందులో వ్యవసాయ రంగంలో 5.02 లక్షల మంది రైతులకు రు.10,062 కోట్ల పంట రుణాలు, కాల పరిమితి రుణాలు మంజూరు చేయాలని, ఎమ్మెస్ ఎం ఇ క్రింద 46,606 వేల మందికి రు.2864 కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. కౌలు రైతులకు జారీ చేసిన సిసిఆర్సి కార్డులపై బ్యాంకు రుణాలు మంజూరు లో సమస్యలు బ్యాంకర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కౌలు రైతులకు పంట రుణాలు మంజూరులో బ్యాంకులు ముందుకు రావాలని, ఈ ఏడాది లక్ష్యాలు సాధనకు కషి చేయాలన్నారు. తొలుత లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జయవర్ధన్ గత సమావేశపు చర్యా నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో నాబార్డ్ ఏజీఎం మిలింద్, ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ రాజేష్, కే డి సి సి జిఎం చంద్రశేఖర్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆర్ వెంకట్రావు పిడి డిఆర్డిఏ/డిపిఓ నాగేశ్వర నాయక్, మెప్మా పీడీ వెంకటనారాయణ, వివిధ బ్యాంకుల నియంత్రణ అధికారులు పాల్గొన్నారు



రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి- కోడూరు : ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అక్ర మంగా తరలిస్తున్న వారి ఇళ్లపై పోలీసులు దాడులు నిర్వహించారు. శుక్రవారం కోడూరు శివారు ఉల్లిపాలెం గ్రామానికి చెందిన పెద్ద సింగు రాంబాబు అనే వ్యక్తి రేషన్ బియ్యాన్ని డంపింగ్ చేస్తున్నాడని సమాచారంతో కోడూరు ఎస్సై శిరీష ఆధ్వర్యంలో ఉల్లిపాలెం బ్రిడ్జి దగ్గర మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 12 బస్తాల రేషన్ బియ్యం పరుచుకున్నట్లు, మాఫియా దారుడు రాంబాబు పరారైనట్లు ఎస్సై తెలిపారు.



స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

నిలిచిన ట్రావెల్స్ బస్సు

- అర్థరాత్రి ప్రయాణీకుల అవస్థలు

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం వీరవల్లి వద్ద జాతీయ రహదారిపై ప్రయివేటు ట్రావెల్స్ బస్సు ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురైన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటలకు జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం..36 మంది ప్రయాణికులతో వైజాగ్ నుండి హైదరాబాద్ వెళుతుండగా అర్ధరాత్రి 3 గంటలకు ఎలిగన్స్ ట్రావెల్ బస్సు ఆగిపోయింది. ఏమైందో చెప్పకుండా బస్సు వదిలి డ్రైవర్, క్లినర్ వెళ్లిపోయారు. అర్ధరాత్రి 2 గంటల నుండి చిన్న పిల్లలతో నడి రోడ్డుపై పడిగాపులు కాశారు ప్రయాణికులు. మీ డబ్బులు మీకు ఇస్తాము వెళ్ళండి అని నిర్లక్ష్యంగా ఎలిగన్స్ ట్రావెల్స్ యాజమాన్యం చెప్పారు. దిక్కుతోచని స్థితిలో వీరవల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు ప్రయాణికులు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని పరిస్థితి వాకబు చేశారు. డ్రైవర్, క్లినర్ లను అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలింపు చేసి ప్రశ్నించారు. పోలీసులు బస్సు వారితో మాట్లాడి సర్దుబాటు చేసి వేరే మార్గంలో పంపేశారు.

బియ్యం, కందిపప్పు స్టాల్ ప్రారంభం

ప్రజాశక్తి-కంకిపాడు : స్థానిక కంకిపాడు రైతు బజార్‌లో ప్రత్యేక కౌంటర్ ద్వారా బియ్యం, కందిపప్పు స్టాల్ ను పెనమలూరు ఎంఎల్ఎ బోడే ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంకి పాడు ఎంపిపి శ్రీమతి నెరుసు రాజ్యలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు సూదిమళ్ళ రవీంద్ర, కంకిపాడు గ్రామ సర్పంచ్ బాకీ రమణ, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.



డ్రెయిన్‌లో పూడికతీత

ప్రజాశక్తి-గుడివాడ (నందివాడ) : మండలంలోని పోలుకొండ గ్రామంలో రోడ్డుపై చిన్నపాటి వర్షాలకు రోడ్లు మునిగి చెరువులా మారుతుండటంతో సర్పంచ్ మానేపల్లి ఝాన్సీ కుమారి శుక్రవారం గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి ప్రోక్లైన్ ద్వారా రోడ్డుపై ఉన్న నీరు వెళ్లేందుకు రోడ్డు పక్కన సైడ్ డ్రైన్ ను ఏర్పాటు చేశారు. దీంతో బయటకు వెళ్లిపోయింది. పంచాయితీ కార్యదర్శి పి రవికుమార్, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పూడిక తీత పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ మానేపల్లి ఝాన్సీ కుమారి

యాత్రికుల రద్దీపై సమీక్ష



ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి శుక్రవారం యాత్రికుల రద్దీ దృష్ట్యా ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు పలు ప్రదేశాలలో తిరుగుతూ క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ, తదనుగుణంగా తక్షణ చర్యలు తీసుకుంటూ సిబ్బందికి సూచనలిస్తున్నారు. ఇందులో భాగంగా శానిటేషన్, నీటి సదుపాయాలు, ఆరో అంతస్తులో సారె సమర్పించేందుకు విచ్చేసే యాత్రికుల సౌకర్యాలు, చీరల కౌంటరు, అన్నప్రసాదం స్వీకరించు ప్రదేశం, కొండ క్రింద జరుగుతున్న పనులు పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలిచ్చారు. యాత్రికులతో మాట్లాడారు. అనంతరం ఇఒ రామారావు మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం 11.45 గంటల నుండి మ.12.15 గంటల వరకు అమ్మవారి మహా నైవేద్యం నిమిత్తం దర్శనం ఆపడం అందరికీ విదితమే. ప్రొటోకాల్ దర్శనాలకు వచ్చేవారు, అన్ని డిపార్ట్‌మెంట్‌ల వారు, వృద్ధులు, వికలాంగులు ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంట లోపు సమయంలో రాకుండా ఇతర సమయంలో దర్శనానికి విచ్చేసి దేవస్థానం వారికి సహకరించాలని కోరారు. శుక్ర, శని, ఆదివారాలు, ఇతర ప్రత్యేక రోజుల్లో అధిక రద్దీ దష్ట్యా ఘాట్ రోడ్ ద్వారా కొండపైకి వాహనాలు నిలిపివేసి పున్నమి ఘాట్, సీతమ్మవారి పాదాలు వద్ద పార్కింగ్ చేసుకొని దేవస్థానం బస్సులలో కొండ పైకి చేరుకోవాలని కోరారు.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి మధ్యప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి. వెంకటరమణ కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి సిసోడిడి విచ్చేయగా ఆలయ అధికారులు వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేసి శ్రీ అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదములు, చిత్రపటం అందజేశారు.



సంతకాల సేకరణలో రైతులు

కౌలు రైతులకు నేరుగా కార్డులివ్వాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామాల్లో కౌలు రైతులతో సంతకాల సేకరణ కార్యక్రమం, కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి దంతాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కౌలు రైతులకు భూ యజమాని అంగీకారంతో సంబంధం లేకుండా నేరుగా భూమి సాగు చేస్తున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలని కోరారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం 2011 భూ ఆధీకృత కౌలు రైతు చట్టంలో మార్పు చేసి భూమి యజమాని అనుమతి తప్పనిసరి చేయడంతో అనేకమంది కౌలు రైతులు కౌలు కార్డులు రాక ఇబ్బందులు ఎదుర్కొని వ్యవసాయ సాగు చేసినట్లు తెలిపారు. పలు డిమాండ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రం అందజేసేందుకు రైతులతో 100 సంతకాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కోటా రవి కుమార్, ఎస్ రామనాథం, షేక్ గౌస్ మియా, పుట్టాం పుల్లారావు, తిరుపతిరావు తదితరులు రైతులు పాల్గొన్నారు.

సమత ఆధ్వర్యంలో 'మాలాల' డే

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం, మునకుళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞానవేదిక సమత విభాగం ఆధ్వ ర్యంలో మాలాల డే ను శుక్రవారం నిర్వహించారు. పాఠ శాల ప్రధానోపాధ్యాయులు బి.వి.వీరభద్రరావు మాట్లాడుతూ అతిచిన్న వయస్సులోనే నోబెల్ శాంతి బహుమతి పొందిన గొప్ప వ్యక్తి మాలాల అని, ఈప్రపంచ స్థితి గతులను ఒక పెన్, ఒక పుస్తకం, ఒక ఉపాధ్యాయుడు మార్చగలరని మాలాల అన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి) సమత కన్వీనర్ ఎస్.ఉషారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాధమ్మ కుటుంబానికి న్యాయం చేయాలి

జిల్లా వ్యాప్తంగా ఆశాల నిరసన

ఎ.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తూ జ్వరంతో మృతిచెందిన ఆశా కార్యకర్త రాధమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని పలుచోట్ల ఆశ కార్యకర్తలు నిరసనలు తెలిపారు. బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



మైలవరం



నందిగామ



జగ్గయ్యపేట



తిరువూరు



వీరులపాడు



గంపలగూడెం



విస్సన్నపేట



చందర్లపాడు



ఎ.కొండూరు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరులోని ఎమ్మెల్యే కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేశారు. సంఘటనా స్థలానికి వచ్చిన ఎస్ఐ వారితో మాట్లాడారు. ఎంఎల్ఎ అందుబాటులో లేరని చెప్పడంతో ఆందోన విరమించారు. సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరావు, ఆశా వర్కర్లు వెంకటరమణ పాల్గొన్నారు. **వీరులపాడు :** అల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బమ్మ, రాణి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** తెల్లదేవరపల్లి పిహెచ్ వద్ద ఆశ వర్కర్స్, సిఐటియు నాయకులు ఆందోళన చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు మాట్లాడారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల జ్ఞానరత్నం ఆశా వర్కర్ యూనియన్ నాయకురాలు ప్రమీల కల్పన విజయ కుమారి దుర్గ రాణి సుహాసిని స్వరూప పాల్గొన్నారు. **నందిగా :** నందిగామ లో ఆశా వర్కర్స్ నిరసన వ్యక్తం చేశారు. లింగాలపాడు పిహెచ్‌సిలో ఆశా నోడల్ ఆఫీసర్ సరోజినికి సిఐటియు నాయకులు వినతి పత్రం అందజేశారు. పిహెచ్‌సిలలో వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్, ఆశా వర్కర్ సిఐటియు నాయకులు తిరుమల దేవి, వనజ, ప్రభావతి, నాగమణి, గోవిందమ్మ, శివకుమారి పాల్గొన్నారు. **చందర్లపాడు :** చందర్లపాడు, చింతలపాడు పిహెచ్‌సిల్లో సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు వైద్యాధికారులకు వినతిపత్రం ఇచ్చారు. చింతలపాడు పిహెచ్‌సి నుండి చందర్లపాడు సిఐటియు మండల అధ్యక్షురాలు ఈ కమల అన్నపూర్ణ, భారతి, దేవమణి, సుశీల చందర్లపాడు పిహెచ్‌సి నుండి వి.రాణి, కె.మేరీ ఎం.మహ లక్ష్మి టి.ఈశ్వ రమ్మ పాల్గొ న్నారు. **మైలవరం :** చంద్రాల పిహెచ్‌సి వద్ద ఆశాలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ మాట్లాడారు. ఆశా వర్కర్స్ యూని యన్ జిల్లా అధ్యక్షురాలు పి.జ్యోతి, మండల నాయకులు జయలక్ష్మి, జయ, సంతోషం,తదితరులు పాల్గొన్నారు. **గంపలగూడెం :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ఆందోళన చేపట్టారు. మండల కార్యదర్శి జె.వెంకటేశ్వర రావు మాట్లాడారు. ఆసుపత్రి వైద్యు లకు వినతిపత్రం అంద జేశారు. **ఎ.కొండూరు :** స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశాకార్యకర్తలు ధర్నా నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆశాలు విధులు బహిష్కరించి నట్లు తెలిపారు. రాధా కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్ఐ.దివ్యప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. **జగ్గయ్యపేట:** బూచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జగ్గయ్యపేట పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ వద్ద ఆశ వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా మాట్లాడారు. అనంతరం వినతి పత్రాన్ని ఆసుపత్రి వైద్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంపలగూడెం మండల ఆశా వర్కర్లు సుధారాణి, రేణుక, హుస్సేన్ బీ, ఉమా, బీబీ రాణి, శారద తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆల్ ఇండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్ మరియు సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ విజయవాడ డివిజన్ ఆధ్వర్యములో గూడూరు నుండి అనకాపల్లి వరకు అన్ని రైల్వే కార్యాలయాల ముందు రైల్వే కార్మికులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయం ముందు గేట్ మీటింగ్ నిర్వహించారు. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజన్ ప్రెసిడెంట్ కామ్రేడ్ రామ గుప్త మాట్లాడుతూ నలభై సంవత్సరాలు రైల్వేలో సర్వీస్ చేసి పదవీ విరమణ చేసే కార్మికులకు వద్ధాప్యంలో అండగా ఉండాల్సిన పెన్షన్ విధానానికి బదులు స్టాక్ మార్కెట్ మీద డిపెండ్ అయి రెండు లేదా మూడు వేల రూపాయలు మాత్రం పెన్షన్‌గా ఇచ్చే నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ సెక్రటరీ లీలా మందపతి., సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ శంకరరావు, పెన్షన్ కొరకు ఏర్పాటు చేసిన కమిటీ రిపోర్ట్ ఇంకా ఇవ్వక పోవటంతో జులై 12న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టగా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శివ గోపాల్ మిశ్రని 15న చర్చలకు ఆహ్వానించిందని శంకర్‌రావు తెలిపారు. ఈ చర్చలలో సానుకూల ఫలితాలు రాకుంటే పోరాటం కొనసాగిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ సహాయ కార్యదర్శులు పాములు, శేఖర్‌బాబు, వాసు, లోకల్ బ్రాంచ్ కార్యదర్శులు వెంకటేశ్వర రావు, సుధీర్ పాల్గొన్నారు. డివిజనల్ కోశాధికారి లక్ష్మి వందన సమర్పణ చేశారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం

ఇబ్రహీంపట్నం : కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం కొనసాగిస్తామని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డివిజనల్ కౌన్సిల్ సమావేశం తీర్మానించింది. గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ ఎంప్లాయీస్ సంఘ్ బ్రాంచి ఆధ్వర్యంలో 136వ డివిజనల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా డివిజనల్ సెక్రటరీ ఎం.జి.అరుణ్ కుమార్, డివిజనల్ ప్రెసిడెంట్ బాబు నాయక్, తిరుపతి, సికింద్రాబాద్, లాలాగూడ వర్క్ షాపు బ్రాంచిల నాయకులు పాల్గొని పలు రైల్వే కార్మిక సమస్యలపై చర్చించారు. రైల్వే కార్మికుల సమస్యలపై ఎన్ఎఫ్ఐఆర్ అండ్ ఎస్ సీఆర్ఈ జనరల్ సెక్రటరీ డాక్టర్ మర్రి రాఘవయ్య చేస్తున్న రాజీలేని పోరాటం మరువలేనిదన్నారు. కార్యక్రమాన్ని బ్రాంచి కార్యదర్శి, సీడబ్ల్యూసీ మెంబర్, డివిజన్ సహాయ కార్యదర్శి గద్దా సురేష్ పర్యవేక్షించారు. సమావేశానికి బ్రాంచ్ అధ్యక్షుడు పామర్తి శివ నాగేశ్వర రావు అధ్యక్షత వహించారు. వర్కింగ్ చైర్మన్ దాసరి డేవిడ్ రాజు, అసిస్టెంట్ సెక్రటరీ గూడవల్లి సుధాకర్, ఎస్.బోయాజ్, లాలియా నాయక్, ఆర్.నాగమద్దయ్య, ఎం.డి.రబ్బాని, కె.శంకర్, బ్రాంచి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న దృశ్యం (వన్‌టౌన్)



చర్చల్లో పాల్గొన్న ఎంప్లాయిస్ (ఇబ్రహీంపట్నం)

రాయితీతో ఆప్కో వస్త్రాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆప్కో వస్త్రాలను వినియోగదారులకు మరింత చేరువ చేసేందుకు ఆప్కో వస్త్రాల అమ్మకాలపై 30 శాతం రాయితీ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆప్కో డియంవో బి.శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన మంగళగిరి, బందరు, రాజమండ్రి, చీరాల, కాటన్ చీరలు, ఉప్పాడ వెంకటగిరి, మాధవరం పట్టు చీరలు, డ్రెస్ మెటీరియల్స్, దుప్పట్లు, టవల్స్, లుంగీలు వంటి చేనేత వస్త్రాలు వినియోగదారులకు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ఆప్కో షో రూమ్ ద్వారా అన్ని రకాల వస్త్రాల అమ్మకాలపై 30 శాతం డిస్కౌంట్ కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. విజయవాడ ఏలూరు రోడ్డు రామమందిరం, సెలబ్రేషన్స్, పోలీ క్లినిక్ రోడ్, అమరావతి - ఏలూరు రోడ్, బాపు మ్యూజియం, ఎయిర్‌పోర్ట్, ఏపి సెక్రటేరియట్ షోరూమ్‌లలో గల ఆప్కో మెగా షో రూమ్‌లో 30 శాతం రాయితీపై అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మింత్రా, పేటెమ్ వంటి ఆన్‌లైన్ స్టోర్స్ నుండి కూడా ఆప్కో వస్త్రాలను కొనుగోలు చేయవచ్చని ఈ అవకాశాన్ని చేనేత వస్త్ర అభిమానులు వినియోగించుకొని చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడం ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు నేత పరిశ్రమలకు చేయూతనివ్వాలని ఆప్కో డియంవో బి.శివప్రసాద్ ఆ ప్రకటనలో కోరారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో జూపూడి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. అందులో భాగంగా గ్రామ ప్రజలకు పరీక్ష నిర్వహించారు. వృద్ధులకు బిపి, షుగర్‌తో పాటు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. నిమ్రా ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో నిమ్రా ఫార్మసీ, ఫామ్ డి విద్యార్థులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్దన్ మాట్లాడుతూ విద్యార్థులకు సేవా దృక్పథంతో పాటుగా సమాజం కొరకు తమ వంతు బాధ్యత నిర్వహించాలన్న ఉద్దేశమే ఉచిత మెడికల్ క్యాంపు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆదాయ పన్నుపై అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రంలో ఇన్‌కమ్ టాక్స్‌పై అవగాహనా సదస్సును చీఫ్ ఇంజనీర్ ఒ.ఎం.టి.నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్ను చెల్లింపుదారులు పన్నులు చెల్లింపులు సకాలం లో చేయడంలేదని పేర్కొన్నారు. జాయింట్ కమిషనర్ ఎన్.అభినయ మాట్లాడుతూ ఇన్కమ్ టాక్స్‌లో రిబేట్‌ను పొందేందుకు వివిధ సెక్షన్‌లు కలిగి ఉన్నాయన్నారు. వాటి ద్వారా మీ ఇన్‌కమ్ టాక్స్‌లో రిబేట్ పొందొచ్చన్నారు. ఇన్‌కమ్ టాక్స్ రిటర్న్ సరైన సమయానికి సమర్పించాలని తెలిపారు. కొంతమంది తెలియక అనవసర రిఫండ్‌లను ఎక్కువగా క్లెయిమ్ చేస్తుంటారన్నారు. దానివల్ల వారు ఇబ్బందులకు గురవుతారు. వారికి జైలు శిక్ష, 200 శాతం వరకు జరిమానా ఉంటుంద న్నారు. అసిస్టెంట్ కమిషనర్ ఇన్‌కమ్ టాక్స్, చాముండేశ్వరి, పర్యవేక్షక ఇంజినీర్ పరిపాలనా విభాగం కె.వి.నాగేశ్వరరావు, పర్యవేక్షక ఇంజినీర్ చతుర్ధ దశ పి.అనురాధ, పర్యవేక్షక ఇంజినీర్ బొగ్గు సంబాళింపు విభాగం టి.వి.భాస్కరరావు, పర్యవేక్షక ఇంజినీర్ సివిల్ విభాగం, రమణమూర్తి, పర్యవేక్షక ఇంజినీర్ ఉమామహేశ్వరావు, డీప్యూటీ సెక్రటరీ యమ్.సుశీల జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) రమేష్, ఫ్యాక్టరీ మేనేజర్ సుబ్రహ్మణ్యం, ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్ మోహిత్ కుమార్, రామ్ ప్రసాద్, అంకమ్మరావు, ఛార్టర్డ్ అకౌంటెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రహదారికి పగుళ్లు

- భయాందోళనలో వాహనదారులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని అంగలూరు సమీపంలోని వంతెన వద్ద రోడ్డు ధ్వంసం అయింది. దీని కారణంగా భారీ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నట్లు వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నానికి జిల్లా నలుమూలల నుండి ఈ రహదారి ద్వారా వేలాదిమంది నిత్యం ప్రయాణిస్తున్నారు. గుడ్లవల్లేరు నుండి విద్యార్థులు, ఉద్యోగస్తులు, కూలీలు గుడివాడ, విజయవాడ, హనుమాన్ జంక్షన్, నూజివీడు, గ్రామాలకు నిత్యం ఆటోలు, బస్సులు, ద్విచక్ర వాహనాలలో ప్రయాణిస్తారు. సంబంధిత అధికారులు కనీసం ప్రమాద సూచిక బోర్డును కూడా ఏర్పాటు చేయలేదు. కొన్ని రోజుల క్రితం చిన్నగా నెర ఏర్పడగా రాను రాను బారున రెండు గజాల లోతున పెద్ద నేరలు ఏర్పడ్డాయి. ప్రజలు ప్రమాదాల భారిన పడక ముందే ప్రజాప్రతినిధులను, సంబంధిత అధికారులను కోరుతున్నారు.



చట్టాలపై మహిళలకు అవగాహన

ప్రజాశక్తి-గన్నవరం : మహిళ రక్షణ చట్టాలపై మహిళలు అవగాహన కల్గిఉండాలి అని ఐసిడియస్ ప్రాజెక్టు డైరెక్టర్ టి జి పద్మావతి అన్నారు. శుక్రవారం ఏ పి స్త్రీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గన్నవరం ఐ సిడియస్ ప్రాజెక్టు కార్యాలయంలో మహిళలు, పిల్లలు రక్షణ చట్టాలపై ఆవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బాలలు మహిళలు రక్షణ కోసం కొత్త చట్టాలు తీసుకొచ్చింది తెలిపారు. బాలల హక్కులకు భంగం కలిగించినా, బాల్య వివాహాలు చేసినా శిక్షకు హర్హులన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు కూడా చట్టాల గురించి అవగాహన కల్గి ఉండాలని సూచించారు. పోస్టల్ డిపార్ట్మెంట్ సూపర్‌వైజర్ స్వామి పియం జె జె బి వై పథకం గురించి వివరించారు. ప్రత్యూషశ్రీ, డి సిపిఓ మోనిషా, సీడీపీఓ పి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

కొత్త టెర్మినల్ పనులు వేగవంతం చేయాలి : ఎంపి

ప్రజాశక్తి-గన్నవరం : ఎయిర్పోర్ట్ నూతన టెర్మినల్ పనులు వేగవంతం చేయాలని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. శుక్రవారం గన్నవరం ఎయిర్పోర్ట్ అథారిటీ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విమానాశ్రయ అభివద్ధి కమిటీ వైస్ చైర్మన్ ఎంపీ కేశినేని చిన్ని. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, విమానాశ్రయ అధికారులు హాజరయ్యారు. సమావేశంలో ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ గన్నవరం ఎయిర్పోర్ట్ అంతర్జాతీయ టెర్మినల్ పనులు గత ప్రభుత్వంలో అభివద్ధి శూన్యం అన్నారు. ఎయిర్పోర్ట్ టెర్మినల్ అభివద్ధి పనులను సంవత్సరంలోపు పూర్తిచేసి, ప్రజలకు అంకితం చేస్తామన్నారు. కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడి గన్నవరం ఎయిర్పోర్ట్ అభివద్ధికి కృషి చేసి రాష్ట్రంలో నెంబర్ వన్ స్థాయిలో నిలుపుతామన్నారు. ఎయిర్పోర్ట్ అభివృద్ధికి అన్ని విధాలుగా కషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ గన్నవరంలో మల్లవల్లి ఇండస్ట్రియల్ క్యారీడర్, ఎయిర్ పోర్టు వద్ద ఐటి తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో విమానాశ్రయ అధికారులు లక్ష్మీకాంత్ రెడ్డి, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున్న ఎంపి, ఎంఎల్ఎలు

ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ వేసుకోవడం, హెల్మెట్ ధరించడం ఎంతో ముఖ్యమని తెలియజేస్తూ వాటి అమలుకు ఒక ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారుల్లో ప్రయాణించేటప్పుడు చాలామంది సీట్ బెల్ట్ గాని హెల్మెట్లు గాని ధరించకపోవడం వలన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. ఇటువంటి పరిస్థితి జిల్లాల్లో ఇకపై జరగకుండా నివారించేందు కోసం జాతీయ రహదారుల్లో ప్రయాణించేటప్పుడు వాహన చోదకులు గాని, ప్రయాణించేవారు గాని ప్రాణాలు కాపాడుకోవాలంటే తప్పనిసరిగా సీటు బెల్టు వేసుకోవడం తోపాటు, హెల్మెట్ ధరించాలని తెలియజేస్తూ ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో గుర్తించిన 61 బ్లాక్ స్పాట్లను రవాణా, పోలీసు, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేసి ప్రమాదాల నివారణకు అవసరమైన ప్రతిపాదనలను రూపొందించి వచ్చే సమావేశానికి తీసుకొని రావాలన్నారు.హిట్ అండ్ రన్ మోటారు ప్రమాదాల్లో బాధితులకు, చనిపోయిన వారి కుటుంబాలకు రెండు లక్షల రూపాయలు చొప్పున, తీవ్రంగా గాయపడిన వారికి 50 వేల రూపాయలు చొప్పున అందించాల్సి ఉంటుందన్నారు ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు, డిటిసి పురేంద్ర , డిపిటిఓ వాణిశ్రీ, డిఎస్పి సుభాని, డిఎం హెచ్ఓ గీతాబాయి, గుడివాడ ఆర్డీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

కొండాలమ్మ దేవస్థానంలో వేలం పాటలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం వేలంపాటలను నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. శానిటేషన్ సామాగ్రి సప్లై చేయుటకు శ్రీ వెంకటేశ్వర జనరల్ స్టోర్స్ మచిలీపట్నం వారు టెండర్లు దక్కించుకున్నారు. శ్రీ అమ్మవారి దేవస్థానం వద్ద సొంత కెమెరాతో ఫోటోలు తీసుకును లైసెన్స్ నకు వేలంపాట నిర్వహించగా పాటలో ఎవరు పాల్గొనని కారణంగా పాట ను వాయిదా వేసినట్లు తెలిపారు. దేవాదాయ శాఖ మచిలీపట్నం తనిఖీ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరిశోధనల వైపు మక్కువ చూపాలి



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : విద్యార్థులు పరిశోధన వైపు మక్కువ చూపాలని డాక్టర్ చికాగో యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కష్ణకుమార్ కోరారు. స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాలలో గ్లోబల్ పర్స్పెక్టివ్స్ అండ్ ఫ్యూచర్ డైరెక్షన్స్ ఇన్ ఇస్కిమిక్ స్ట్రోక్ అనే అంశంపై అంతర్జాతీయ సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా డాక్టర్ కష్ణకుమార్ వీరవల్లి హేండర్సన్ ప్రొఫెసర్ ఇన్ న్యూరో సైన్సెస్ చికాగో విశ్వవిద్యాలయం యునైటెడ్ స్టేట్స్ నుండి విచ్చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎ. లక్ష్మణరావు మాట్లాడుతూ ఇస్కిమిక్స్ స్ట్రోక్ అనేది రక్తం గడ్డకట్టడం ద్వారా మెదడుకు రక్తం మరియు ఆక్సిజన్ ప్రవాహాన్ని అడ్డుకోవడం ద్వారా అవయవాల పనితనాన్ని తగ్గిస్తుందని, తక్షణమే చికిత్స తీసుకోకుంటే అది మరణానికి దారితీసే అవకాశం ఉందని తెలిపారు. ఈ మధ్య పెరుగుతున్న ఇస్కిమిక్ స్ట్రోక్ సమస్యలపై అవగాహన ఈ సెమినార్ ఉద్దేశ్యం అన్నారు. డాక్టర్ కష్ణకుమార్ ఇస్కిమిక్ స్ట్రోక్ చికిత్స విధానాలపై అవగాహన కల్పించారు. ప్రపంచవ్యాప్తంగా ఇస్కిమిక్ స్ట్రోక్ అనేది మరణాలు సంభవించడానికి రెండో ప్రధాన కారణం అని వివరించారు. కానీ 80 శాతం స్ట్రోక్స్ తీవ్రతను సరైన చికిత్స ద్వారా నివారించవచ్చని తెలిపారు. ఈ చికిత్సలో టిషఉ్య ప్లాస్మినోజెన్ ఆక్టివేటర్ రక్త ప్రవాహాన్ని పునరుద్ధరిం చడంలో సమర్థవంతంగా పనిచేస్తుంది కానీ టీపీఏ వల్ల దుష్ప్రభావాలు ఉన్నాయని వాటిని తగ్గించడానికి తన పరిశోధనా చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎ లక్ష్మణరావు తో పాటు కో-ఆర్డినేటర్ కె. పరిమళ, అధ్యాపకులు డాక్టర్ ఎస్.కె అమీనా భి డాక్టర్ పి. రవిశ డాక్టర్ టి ప్రశాంతి డాక్టర్ టి. బాలకష్ణ బి.సత్యశ్రీ టి. శ్రావణి పాల్గొన్నారు.

ఆరుగురు విద్యార్థులకు ట్రిపుల్ ఐటిలో సీట్లు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన ఆరుగురు విద్యార్థిని విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ లో సీట్లు లభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి ఎన్ బి గోపాల్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ పాఠశాలలో పదో తరగతి విద్యనుభ్యసించి 2023-2024 సంవత్సరానికి జరిగిన పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన టి రాజలక్ష్మి, వినయ్, ఆర్ నేహా, శ్రీ ఎం చంద్రహాస్, ఎస్ శ్రీ వల్లికలకు నూజివీడు ట్రిబుల్ ఐటీ లో సీట్లు లభించాయన్నారు. అలాగే జె యశస్విని, వి శ్రీజ లకు ఒంగోలు ట్రిపుల్ ఐటీ లో సీట్లు లభించినట్లు తెలిపారు. ఈసందర్భంగా సీట్లు సాధించిన విద్యార్థులను హెచ్ఎం అభినందించారు.



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఉపాధి కార్మికులకు బకాయిలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉపాధి హామీ పథకం కార్మికులకు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పొణుకుమాడు, ఎలుకపాడు, ఉంగుటూరు తదితర గ్రామాలకు చెందిన వ్యవసాయ కార్మికులు ఉంగుటూరు సచివాలయ కార్యదర్శి కె నాగరాజు కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ఏడు వారాలుగా ఉపాధి హామీ పని చేస్తున్నామని, వారానికి ఒకసారి పని వివరాలను అధికారులకు ఫీల్డ్ అసిస్టెంట్లు ద్వారా అందిస్తున్నప్పటికీ చెల్లించవలసిన వేతన బకాయిలను చెల్లించడం లేదని అన్నారు. ఉపాధి హామీ పథకం చట్టం ప్రకారం 15 రోజుల లోపు వేతనాలు చెల్లించాలని లేనియెడల కార్మికులకు వడ్డీతో సహా వేతనాలు చెల్లించాలని చట్టం చెబుతుంది అన్నారు, కానీ ఎక్కడా ఏ అధికారి ఈ విధంగా అమలు చేసిన పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా ఉపాధి హామీ పథకం కార్మికులకు చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని, రోజు కూలీ రూ 600 అమలు చేయాలని, ప్రతి కుటుంబానికి రెండు వందల రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పి జయరాజు, ఎల్ బద్దు,పి నాని, కొండలరావు,పి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

నలందలో 'వరల్డ్ పేపర్ బ్యాగ్స్ డే '

ప్రజాశక్తి-కంకిపాడు : మండలంలోని ఈడుపుగల్లులోని తమ పాఠశాలలో చిన్నారులచే వరల్డ్ పేపర్ బ్యాగ్స్ డే నిర్వహించినట్లు నలంద విద్యానికేతన్ ప్రిన్సిపాల్ పి. నాగలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ సంచులు వాడడం వల్ల అవి భూమిలో కలిసిపోకుండా భూమి కాలుష్యం అవుతుందని అన్నారు. అలాగే ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రాలలో కలపటం వలన సముద్ర జలాలు వేడెక్కిపోవటం, సముద్రాల నీటి మట్టం పెరిగి జలప్రళయం సంభవిస్తుందని ఈ విషయాన్ని ప్రజలకు తెలియపరచటానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సుధారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.



చెప్పేదొకటి... చేసేదొకటి...

- నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల యాజమాన్యాల తీరు
- పుస్తకాలు, ఫీజుల పేరుతో దోపిడీ

ప్రజాశక్తి - గంపలగూడెం :

మండలంలో విస్తరించిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు చెప్పేది ఒకటి, చేసేది మరొకటి అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల తీరు ఉన్నట్లు వాపోతున్నారు. బడిలో చేర్చేటప్పుడు ఒక మాట, తదుపరి మాట మార్చి విద్యార్థులతో పాటు తల్లిదండ్రులను వేధిస్తున్నట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఈ పద్ధతులు మినహాయిస్తే! గంపలగూడెం మండలంలో మరో విచిత్రానికి యాజమాన్యాలు తెర లేపాయి.

పూర్వకాలం నుండి పాఠశాలలకున్న గుడ్‌విల్‌తో విద్యార్థులను సాధారణంగా చేర్పిస్తారు. కొంతకాలం తర్వాత పాత యాజమాన్యాలు ఇతర వ్యాపకాల్లో పడి పాఠశాల నిర్వాహకులు కార్పొరేట్ సంస్థలకు విద్యార్థులకు, తల్లిదండ్రులకు తెలియకుండానే గుండు గుత్తగా అమ్మేసుకుంటారు. ఇదే విధానం మండలంలోని గంపలగూడెం ఊటుకూరు తోటమూల గ్రామాల్లో చోటుచేసుకున్నట్లు చెప్పారు. పాఠ్య పుస్తకాల్లో సైతం ఒక పుస్తకానికి వచ్చి రెండు నుండి మూడు ఎమ్మార్పీలు ఉంటున్నాయని అధిక ధరతో ప్రింట్ అయిన ఎంఆర్పితో విద్యార్థులకు అంటగడుతున్నట్టు సమాచారం. పాఠ్యపుస్తకాలు అమ్మకాలు – కొనుగోళ్లలో యాజమాన్యానికి సంబంధం లేదని అధికారులు తేల్చి చెప్పారు. అయినా గంపలగూడెంలో మాత్రం అందుకు విరుద్ధంగా యాజమాన్యాలు అడ్డగోలుగా విక్రయాలు చేస్తున్నట్లు సమాచారం.

పాఠశాల ప్రాంగణాలే విద్యార్థుల ఆట స్థలాలని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వాస్తవానికి ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల మేరకు సరిపడినంత ఆట స్థలం(ప్లేగ్రౌండ్) ఉండాల్సి ఉండగా, అటువంటి పరిస్థితులు మండలంలో కొన్ని పాఠశాలలకు మాత్రమే అర్హత ఉందని చెబుతున్నారు. మిగిలినవన్నీ ప్రభుత్వ అధికారుల కళ్ళుగప్పి సేవకు బదులు వ్యాపారం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

బోర్డులు లేని పాఠశాలలు : మండలంలోని తోట మూలలో దీర్ఘకాలికంగా కొనసాగుతున్న శ్రీ సరస్వతి విద్యాలయంగా రికార్డుల్లో కొనసాగుతుంది. కానీ విజయవాడ నుండి జీవీ అకాడమీ అనే కార్పొరేట్ సంస్థ లీజుకు తీసుకున్నట్లు సమాచారం. అదేవిధంగా ఊటుకూరు సిద్ధార్థ హై స్కూల్ కూడా ఇదే విధానాన్ని అవలంబిస్తున్నట్లు సమాచారం. కాగా, గోసవీడులో దీర్ఘకాలికంగా కొనసాగుతున్న ప్రగతి విద్యాలయాన్ని తెలంగాణ రాష్ట్రం మదిరకు చెందిన శ్రీనిధి కార్పొరేట్ సంస్థకు అప్పగించి చేతులు దులుపుకున్నట్లు సమాచారం. గంపలగూడెం లిటిల్ ఏంజిల్స్ పబ్లిక్ స్కూల్ కు అడ్రస్ లేకుండా కొనసాగిస్తున్నట్లు సమాచారం. రికార్డుల్లో లిటిల్ ఏంజిల్ గా కొనసాగుతున్నా, బహిరంగంగా వై వి కె గ్రూప్స్ పేరుతో నడుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇటువంటి కార్పొరేటు యాజమాన్యాలతో తల్లిదండ్రులు,అటు విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది. మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో సరిపడా ఆట స్థలం లేకపోయినప్పటికీ, ప్రధానంగా టాయిలెట్స్ సంపూర్తి స్థాయిలో ఉండాలని ప్రభుత్వం ఆదేశాలు. ప్రతి పాఠశాలలో400 చదరపు గజాల క్లాస్ రూమ్ ఉంటేనే తరగతిగదిగా అనుమతి ఇవ్వాల్సి ఉండగా, ఆ నిబంధనలు అధికారులు సైతం తుంగలో తొక్కారు. ఇరుకు గదుల్లో విద్యార్థులను కుక్కడం పట్ల పలువురు బహిరంగంగా ఆక్షేపిస్తున్నారు. అంతేకాదు వివిధ ప్రదేశాల నుండి వాహనాల ద్వారా విద్యార్థులను చేరవేసే సమయంలో కూడా ఇరుకు వ్యానుల్లో కుక్కుతున్నారని, కొన్ని సందర్భాల్లో విద్యార్థులకు భద్రత కరువైందని వాపోతున్నారు. ఎంతకీ మీకేం వస్తుంది.? మాకేం ఇస్తారు.? అన్న చందంగా, ఇటు అధికారులు అటు యాజమాన్యాల కొనసాగింపు జరుగుతుందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

విద్యార్థి చదువు కాలం పూర్తయిన నేపథ్యంలో టిసి, విద్యార్హత పత్రాలను అందజేయాలంటే ముప్పు తిప్పలు పెడుతున్నారని కంటతడి పెడుతున్నారు. పదే పదే తిప్పుతూ, చివరకు కట్టలేనంత నగదు చెల్లించాలంటూ, వేధిస్తున్నారని చెబుతున్నారు. నేరుగా యాజమాన్యంతో మాట్లాడాలంటే వారు ఉండరని, తమకు ఏ సంబంధం లేదు చెప్పింది చేస్తామంటూ, సదరు పాఠశాలల ప్రిన్సిపాల్ తెగేసి చెబుతున్నట్లు చెప్పారు. పైన పేర్కొన్న అంశాలను విద్యాశాఖ అధికారులు పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు–తల్లిదండ్రులు కోరుచున్నారు. ఈ విషయమై స్థానిక విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావును ఆరా తీయగా, ఈ విషయమై డీఈఓ ఆదేశానుసారం పాఠశాలలను తనిఖీ చేసి తగు చర్యలు చేపడతామని చెప్పారు.



ఒకప్పుడు లిటిల్ ఏంజిల్స్ పబ్లిక్ స్కూల్, ఇప్పుడు చేతులు మారడంతో పేరు లేకుండా కొనసాగుతున్న స్కూల్ భవనం

చింతలపూడి ప్రాజెక్టు ద్వారా సాగునీరు

ప్రజాశక్తి - వీరులపాడు : ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి నిర్వహణతో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు మూలనపడ్డాయని నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య విమర్శించారు. ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు రైతులకు సంబంధించిన ఏ ఒక్క కార్యక్రమంపై కూడా చిత్తశుద్ధి లేదని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మండలంలోని పల్లంపల్లి గ్రామంలో ఉన్న పంపింగ్ స్కీం 1,550 ఎకరాల సాగు రైతులకు మండలంలోని ఎక్కువ సాగు కలిగిన ఈ ఎత్తిపోతల పథకం ద్వారా కొణతాలపల్లి వీరులపాడు పల్లంపల్లి గ్రామాలతో పాటు చౌటపల్లి గ్రామంలో ఉన్న రైతులు కూడా సాగునీరు అందించే పల్లంపల్లి గ్రామంలో ఎపిఎస్ఐడి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటి విడుదల కార్యక్రమంలో మోటార్లను ఆన్‌చేసి నీటి విడుదలకు శ్రీకారం చుట్టారు. సౌమ్య మాట్లాడుతూ పల్లంపల్లి ఎత్తిపోతల పథకానికి గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి దేవినేని రమణ తీవ్ర కృషి చేశారని గుర్తు చేశారు. టిడిపి మండల అధ్యక్షులు కొండ్ర గంట్ల శ్రీనివాసరావు, పంపింగ్ స్కీం చైర్మన్ శివ, సీనియర్ నాయకులు దాములూరి మధుసూదన్ రావు రైతు నాయకులు వట్టి కొండ చంద్రమోహన్, గువ్వల సత్యనారాయణ పసుపులేటి పుల్లారావు కోడెల కుటుంబరావు ఎస్సీ సెల్ నాయకులు పల్లి కంటి రోశయ్య వేముల సురేషు మాజీ వైస్ ఎంపిపి తమ్మిశెట్టి వీరబాబు, రైతులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షులు మన్నేపల్లి కష్ణయ్య, జిల్లా కార్యదర్శి జిల్లేపల్లి సుదానంద్, మండల అధ్యక్షులు ఎమ్‌డి జిలాని, ప్రధాన కార్యదర్శి నల్లపునేని సుబ్రహ్మణ్య స్వామి, యుటిఎఫ్ నాయకులు షేక్ ప్రైమర్, దైద దానయ్య, బి.రాములు, పాల్గొన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఎలిమెంటరీ విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు జీవో నెంబర్ 117ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

రైతుబజారులో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - నందిగామ : ఎట్టకేలకు నందిగామ రైతుబజార్‌లో దళారుల ప్రక్షాళన జరిగింది. గత ప్రభుత్వ హయాంలో అధిక శాతం రైతు బజార్‌లోని డ్వాక్రా గ్రూపులకు సంబంధించిన షాపులను కొంతమంది దళారులు గుడ్ విల్ ఇచ్చి ఇష్టానుసారంగా నడుపుకుంటున్నారు. వీరిని గతంలో ఈ రైతుబజార్‌లో ఇఓగా పని చేసిన ఉద్యోగి ప్రోత్సాహించారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే ఎన్నికల ముందు నూతనంగా వచ్చిన ఇఓ ఎలాంటి డ్వాక్రా షాపులను నూతనంగా ఇవ్వలేదు. అలాగే పాత వాటిని తొలగించ లేదు. ఈ నేపథ్యంలో శుక్రవారం నాడు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మికంగా రైతు బజార్ ను తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో రైతు ప్రతినిధులకు సంబంధించిన షాపులలో ఎలాంటి తప్పులు లేవని నిర్ధారించారు. అయితే 16 డ్వాక్రా మహిళలకు సంబంధించిన షాపులలో ఇతరులు ఉన్నట్లు గుర్తించారు. వీరు రైతుబజార్‌కు కూరగాయలు తీసుకు వచ్చే వారిని అమ్మకోనీయకుండా ఆటంకాలు కలిగిస్తున్నారని, దళారులను ప్రోత్సహిస్తున్నారని అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆ 16 షాపులను మూసివేయాలని, అర్హతలు, సీనియారిటీ ఉన్న నూతన గ్రూపులకు అవకాశం కల్పించాలని ఇఒకు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఒక వ్యక్తి రైతు బజార్‌లో రెండు డ్వాక్రా బినామీ షాపులను నడుపుతూ రైతు బజార్‌కు సమీపంలో ప్రైవేటు కూరగాయలు షాపు నడుపుతున్నారు. ఈ విషయం జిల్లా అధికారులు దృష్టికి వెళ్ళడంతో అతనికి సంబంధించిన షాపులను సైతం మూసివేయాలని ఆదేశించారు. మరొక వ్యక్తి రైతు బజార్‌లో మూడు డ్వాక్రా మహిళలకు సంబంధించిన బినామీ షాపులను నిర్వహిస్తున్నారు. వీటిని సైతం గుర్తించిన జిల్లా వ్యవసాయ అధికారులు వాటిపై కూడా చర్యలు తీసుకోనున్నారు. ఒక కిరాణా షాపు, మరో రెండు ఉల్లిపాయల షాపు, కవర్లు షాపులపై తనిఖీలు నిర్వహించి వాటి బినామీలను తొలగించి కొత్తవారికి అవకాశం కల్పించనున్నారు.

విద్యార్థికి అభినందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జెఇఇ మెయిన్స్ ఎన్ఐటి అగర్తలలో సీటు సాధించిన విద్యార్థిని ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శుక్రవారం అభినందించారు. మండలంలోని గౌరవరం గ్రామానికి చెందిన చల్ల శివరాం నందిగామ చైతన్య కాలేజీలో చదువుతున్నాడు. శుక్రవారం స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్యను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాతయ్య శివరామ్‌ను శాలువాతో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మహేష్, కాశినీడి బుజ్జిబాబు, ముత్తవరపు వెంకటేష్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణోత్సవ జ్యోతి యాత్ర

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కృషి విజ్ఞాన కేంద్రాలు స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జ్యోతి యాత్ర నిర్వహిస్తున్నట్టు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కృష్ణంరాజు తెలిపారు. గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రానికి గురువారం స్వర్ణోత్సవ జ్యోతి కె.వి.కె ఘంటసాల నుంచి కెవికె గరికపాడుకు చేరుకున్నారు. కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కష్ణంరాజు అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయ ప్రధాన అంశంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేద్య విభాగపు శాస్త్రవేత్త డాక్టర్ పి.ఎన్ శివప్రసాద్ మాట్లాడుతూ 1974 మార్చి 21న పాండిచ్చేరిలో మొట్టమొదట కషి విజ్ఞాన కేంద్రాన్ని స్థాపించారని తెలిపారు. కోరమండల్ డివిజనల్ అగ్రనమిస్టు ఎం.మోహన్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణలో డ్రోన్ల ప్రాధాన్యతను వివరించి తదుపరి డ్రోన్ పిచికారి చేసే విధానాన్ని రైతులకు చూపించారు. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళా రైతులు, కృషి విజ్ఞాన కేంద్రం, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విఆర్ఒ మృతి

ప్రజాశక్తి - నందిగామ : మండలంలోని అడవి రావులపాడు శివారు కే కండ్రిక అగ్రహారం వద్ద నందిగామ విఆర్ఓ కీసర ప్రభాకర్ రావు మృతి చెందారు. పెనుగంచిప్రోలు మండలం శనగపాడు గ్రామానికి చెందిన కీసర ప్రభాకర్ రావు (51) నందిగామ ఏడో వార్డు సచివాలయం విఆర్ఒగా మూడు



సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కొద్దిరోజులుగా ప్రభాకర్ రావు అనారోగ్యంతో బాధపడుతుండగా విజయవాడ ఆస్పత్రికి వెళ్లి తిరిగి ప్రభాకర్‌రావు చందర్లపాడు మండలం బొబ్బిలిపాడు అత్తారింటికి గురువారం రాత్రి మోటార్ సైకిల్‌పై వెళ్తున్నారు. కండ్రిక అగ్రహారం అడ్డరోడ్డు వద్ద ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన గల కందకంలో బైక్‌తో పడగా ప్రభాకర్‌రావు కందకల్లో ఉన్న పెద్ద బండరాయి తలకు బలంగా తగలటం, మోటార్ సైకిల్ అతనిపై పడటంతో మృతి చెందారు. శుక్రవారం ఉదయం అడవిరావులపాడు గ్రామానికి చెందిన పలువురు రైతులు పొలానికి వెళ్తూ చూసి సమాచారాన్ని పోలీసులకు తెలిపారు. సిఐ హనీష్, ఎస్ఐ పండు దొర, తహశీల్దార్ సరస్వతి డిప్యూటీ తహశీల్దారు రెబ్కారాణి, ఆర్ఐ వేణుకుమారి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రి తరలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు క ఏసు దర్యాప్తు చేస్తున్నారు.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు వాడుకుంటే ఖర్చు తగ్గించవచ్చని విస్సనపేట వ్యవసాయ సహాయ సంచాలకులు కె.శశికళ తెలిపారు. మండల వ్యవసాయ కార్యాలయంలో మట్టి పరీక్షలు పోషకాలు వాటి యొక్క ఆవశ్యకతను వివరించారు. రైతులు వానపాము ఎరువు, బయో ఫెర్టిలైజర్స్, భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వేసుకుంటే రైతులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని తెలిపారు. నత్రజని మూడు దఫాలుగా, బాస్వరాన్ని మొత్తాన్ని మొదటి దుక్కిలో వేయటం ద్వారా వేరు వ్యవస్థ అభివృద్ధి చెందేందుకు ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ సురేష్, వీఎఏ సుబ్బారావు పాల్గొన్నారు.

విత్తనోత్పత్తిపై అవగాహన

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల 1 రైతు సేవా కేంద్రంలో శుక్రవారం గ్రామీణ విత్తనోత్పత్తి పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వనరుల కేంద్రం, విజయవాడ సహాయ వ్యవసాయ సంచాలకులు మోనిషా పాల్గొన్నారు. వరిలో విత్తన రకాలు, విత్తన శుద్ధి, దమ్ము చేయునప్పుడు పాటించవలసిన పద్ధతులు, విత్తన మొదటి దశకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీర్ల తిరుపతిరావు అనే రైతు మాగాణి పొలాన్ని సందర్శించి, సమగ్ర సస్యరక్షణ, కలుపు యాజమాన్యం మొదలగు అంశాలగూర్చి రైతులకు అవగాహన కల్పించారు. నందిగామ సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ ఐ.కె.శ్రీనివాస్, కంచికచర్ల మండల వ్యవసాయ అధికారి కె.విజయ్ కుమార్ గ్రామీణ విత్తన ఉత్పత్తిపై రైతులకు అవగాహన కల్పించారు. 24–25 సీజన్‌కు సంబంధించి కౌలుదారు రైతులకు కౌలు రైతు ధ్రువీకరణ పత్రం (సిసిఆర్‌సి) మంజూరు ప్రక్రియ ప్రారంభించినందున కౌలు రైతులందరూ విఆర్‌ఒను సంప్రదించి కౌలు ధ్రువీకరణ పత్రాలు పొందాలని కోరారు.



పేపర్ బ్యాగ్ దినోత్సవం

ప్రజాశక్తి - వత్సవాయి : పేపర్ బ్యాగ్ దినోత్సవ సందర్భంగా ఎంపిపిఎస్ చినమోదుగుపల్లిలో పేపర్లతో బ్యాగులు తయారు చేశారు. వాటితో స్టూడెంట్స్ ఫ్యాషన్ వాక్ చేశారు. ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాల గురించి తెలుసుకున్నారు. పచారి సరుకులు, షాపింగ్‌కు పేపర్ బ్యాగ్స్ ఉపయోగించుకోవాలని సూచించారు. పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.మల్లేశ్వరరావు, ఉపాధ్యాయురాలు జయశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

హెడ్ వాటర్ వర్క్స్ పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్‌తో కలిసి శుక్రవారం హెడ్ వాటర్ వర్క్స్ (పంపుహౌస్)ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిధిలో పూర్తిస్థాయిలో రక్షిత మంచినీరు అందించాలని, పైపులైన్‌లు మరమ్మతులకు గురైన తక్షణమే ఆ పైపులను మరమ్మతుచేయాలని తెలిపారు.

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : స్థానిక శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య సోదరుడు శ్రీరాం చిన్నబాబు పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జగ్గయ్యపేట వెంకటసన్ని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మార్తి వీరకృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పట్టణంలో గల స్థానిక కోదాడ రోడ్ మోర్ సూపర్ మార్కెట్ వెనక బేతెస్త చర్చ్ పక్కన గల వెంకటసన్ని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనన్నుట్లు తెలిపారు.

పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : అంటు వ్యాధులు ప్రబలకుండా డ్రైనేజీపై మురుగునీటిపై సున్నం బ్లీచింగ్ చల్లించారు. శ్రీరాంపురం గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం సర్పంచ్ అట్లూరి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పర్యవేక్షించారు.

అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధికి కృషి : ఎంపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గాన్ని పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో కలసి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి హామీ ఇచ్చారు. శుక్రవారం అవనిగడ్డలోనీ గాంధీ క్షేత్రంలో ప్రజా కతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ప్రోత్సాహంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీ సాదిస్తామన్నారు. దీనితో యువతకు 50వేల ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా నాబార్డు నిధులతో ఎదురిమండి బ్రిడ్జి ఎడ్ల లంక వంతెన రోడ్డు నిర్మిస్తామన్నారు. జలజీవన్ నిధులు ఎంపీ నిధులు అర్బన్ డెవలప్మెంట్ నిధులు అమత్ టు నిధులతో జిల్లాలో రానున్న30,40 సంవత్సరాలలో పెరిగే జనాభా అవసరాలకు తగిన స్థాయిలో గ్రామాలు పట్టణాల్లో తాగునీటి పథకాలు నిర్మిస్తామన్నారు. ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ అవుట్ పాల్ సూయిజుల నిర్మాణానికి కషి చేస్తామన్నారు. మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, జనసేన నాయకులు బందరు నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రామకష్ణ, జనసేన నాయకులు మతి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్, జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి బాలశౌరి



గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగునకు కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్‌జంక్షన్) : గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు కషి చేస్తున్నట్లు గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బాపులపాడు మండలం రేమల్లె గ్రామంలో శుక్రవారం ఆయన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గాంధీ బొమ్మ సెంటర్లో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించిన వెంకట్రావు మాజీ సర్పంచ్ కలపాల జగన్మోహన్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రావ్ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గ అభివద్ధికి శక్తి వంచన లేకుండా కషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే మల్లవల్లి పారిశ్రామికవాడ లో పూర్తిస్తాయి పరిశ్రమల ఏర్పాటు కోసం పారిశ్రామికవేత్తలతో పలు దఫాలు సమావేశం అయినట్లు ఆయన వివరించారు. పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరించవచ్చని ఆయన తెలిపారు. నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు, దయాల రాజేశ్వరరావు, తుమ్మల ఉదయ్, యనమదల సుధాకర్, ముల్పూరి సాయికళ్యాణి, చల్లగుళ్ల లోకేశ్వరరావు, వీరమాచినేని సత్యప్రసాద్ పాల్గొన్నారు.

మురుగునీరు తొలగింపు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో వర్షం కారణంగా ప్రధాన సెంటర్లో నిల్వ ఉన్న మురికి నీటి తొలగింపు పనులను ఎంపీడీవో నాగేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మురికి నీరు నిలువ ఉన్నచోట్ల వాటిని తొలగించే చర్యలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించి రోడ్లకు ఇరువైపులా బ్లీచింగ్ ను చల్లిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి వ్యాధులు ప్రబల కొండ ఉండేందుకు తగుచర్యలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఏజెఎల్ నరసింహారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ వాణి కుమార్, రాజు , పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు.



అలాగే మండలంలోని కవుతరం గ్రామంలో శుక్రవారం పరిసరాల పరిశుభ్రత లో భాగంగా కార్యదర్శి సిహెచ్ ఉమామహేశ్వరరావు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలోని ప్రతి వీధిలో మురికి నీటిని, చెత్తను తొలగించి బ్లీచింగ్ ను చల్లించారు. రోడ్లపక్క నిలచిన మురికి నీటిని తొలగించు చర్యలు తీసుకున్నారు. ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టిన ఆయన తెలిపారు.



నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

గోదావరి జలాలు విడుదల

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : సీఎం చంద్రబాబు కషి ఫలితంగానే కృష్ణా డెల్టా పరివాహక రైతులు సుభిక్షంగా ఉన్నారని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. గుడ్లవల్లేరు ఛానల్ వద్ద గోదావరి నీటికి పూజా కార్యక్రమాన్ని శుక్రవారం కృష్ణ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు నిర్వహించి విడుదల చేశారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నాడు ముందుచూపుతో చంద్రబాబు పట్టిసీమ కట్టకుంటే డెల్టా ప్రజలు తాగునీటికి కూడా ఇబ్బందిపడాల్సి వచ్చేది అన్నారు. రైతులు, ప్రజలు ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి చెరువులు నిండిన తర్వాత పొలాలకు నీటిని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, ఇరిగేషన్ అధికారులు, రైతులు, పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పట్టణ పరిధిలో ఈనెల 13వ తేదీ ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ లైన్స్, విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మతుల కోసం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ టీ రామకష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుడివాడ కావున విద్యుత్ వినియోగదారులు, ప్రజలు సమహకరించాలన్నారు.

ఘనంగా పశు వైద్య కళాశాల వార్షికోత్సవం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వీరబ్రహ్మయ్య

ప్రజావక్తి-గన్నవరం : స్థానిక యన్‌టిఆర్ పశువైద్య కళాశాలలో శుక్రవారం 14వ కళాశాల వార్షికోత్సవం ఆకర్షణీయమైన వాతావరణంలో విద్యార్థుల డాన్సులు నాటికలతో ఉత్సాహపూరితంగా జరిగింది. ఈ వార్షికోత్సవానికి పశువైద్య యూనివర్శిటీ ప్యాకల్టీ డీన్ డాక్టర్ కె. వీరబ్రహ్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు. డాక్టర్. పి. వెంకట శేషయ్య, డాక్టర్ జె. వి. రమణ, డా. పి. వి. యస్. కిశోర్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. వార్షికోత్సవంలో అథ్లెటిక్ వ్యక్తిగత ఛాంపియన్ షిప్ ను బాలుర నుంచి జై. నరసింహారావు 4వ సంవత్సరం గెలుపొందారు. బాలికల విభాగంలో సమీర ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్ ను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా డా. కె. వీరబ్రహ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు వివిధ క్రీడలు సాంసతిక రంగాల్లో ప్రవేశం పొందడం ద్వారా వికాసం పొందవచ్చని అన్నారు. గౌరవ అతిథి పి. వెంకట శేషయ్య మాట్లాడుతూ విద్యార్థులు పోటిల్లో రాణిస్తే అభివద్ధి చెందుతారని, వివిధ రంగాలలో పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. డాక్టర్ జె.వి. రమణ, కళాశాల డీన్ . వి. యస్ కిషోర్ , డా. బి. సుబ్రమణేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : బాల్యం నుండి విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్ అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. జిల్లాలో పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్ విధానం అమలు గురించి శుక్రవారం ఉయ్యూరు విశ్వశాంతి విద్యాలయంలో నిర్వహించిన కార్యశాలలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ స్థానిక క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ గా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో 100 పాఠశాలల్లో ప్రకతి వ్యవసాయ పద్ధతిలో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. రైతులు రసాయనిక ఎరువులు వాడకం అధికమై భూసారం తగ్గడం వలన దిగుబడులు సరిగా పొందలేక నష్టపోతున్నారని, రైతులు ప్రకతి వ్యవసాయం చేపట్టడం ద్వారా భూసారం పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. ఈ విధానాలపై విద్యార్థులకు చిన్నతనం నుంచి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకతి వ్యవసాయం వైపు ప్రతి ఒక్కరూ దష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వ్యవసాయ శాఖ ఏడి పార్థసారథి ప్రకృతి వ్యవసాయంపై జరిగిన కార్యశాలలో అవగాహన కల్పించారు.

రోడ్లపై మురుగునీటితో ఇబ్బందులు



రోడ్డుపై నిలిచిన నీరు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గనికి మేజర్ పంచాయతీ గన్నవరం. గ్రామ పంచాయతీ పరిధి లో వున్న దళితవాడలో కనీస సమస్యలు పరిష్కరించడం లేదు. ఎక్కడ చూసినా మురుగునీరే కనిపిస్తుంది. నివాసితులు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది. ఈ కాలనీలో 2000 మంది జీవిస్తున్నారు. సరైన డ్రైనేజీ సదుపాయం లేదు. దళితులంటే చిన్నచూపు దేనికి.. నీ ప్రశ్నిస్తున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా, కొత్త ప్రభుత్వాలు వచ్చినా రోడ్లు వేయడం లేదు. డ్రైనేజి లు నిర్మించరు. వర్షం వచ్చిందంటే మురుగు నీరు రోడ్ల పైకి వచ్చి దళితుల ఇళ్ళల్లోకి చేరు తున్నాయి. రెండు మూడు రోజులు వరకు ఆ మురుగు నీరు అలాగే ఉంటుంది. మురుగు నీరులోనే నడుచుకుంటూ వెళ్లాసిందే. దీని ద్వారా దోమలు చేరి విష జ్వరాలు వచ్చి దళితవాడ లో వున్న ప్రజలు మరణించిన పరిస్థితి లేకపోలేదు. ఇది ఇలా ఉంటే దళితవాడ అంబేద్కర్ పార్క్ చుట్టు వున్న చెట్ల వేర్లు రోడ్లు లోకి చొచ్చుకొనిపోయి రోడ్లు పూర్తిగా పాడైపోతునట్లు తెలిపారు. పంచాయతీ అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన ఉపయోగం లేదని అంటున్నారు. దళితవాడ కాలనీ చెందిన వారు సంతకాలు చేసి సమస్యను వినతి పత్రంలో అందజేసి ఏడాది కావస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శిస్తున్నారు. ఇదిలా ఉంటే దళితులకు శుభాకర్యాలకు వివిధ ఫంక్షన్స్ కు అంబేద్కర్ పార్క్ లో వున్న అంబేద్కర్ హాలు ని వినియోగించుకొనే వారు. వర్ష కాలం వచ్చిందంటే హాలు పైన చెట్ల ఆకుల వలన అంబేద్కర్ హాలు నీరు నిలిచిపోయి సిద్ధిలావస్తకు చేరింది. ఎంతగానో ఉపయోగపడే అంబేద్కర్ హాలు స్లాబ్ పైన రిపర్లు చేపట్టాలని ఎమెల్యే యార్లగడ్డ వెంకట్రావును కోరుతున్నారు. అదే విధంగా దళితులకు వున్న స్మశానవాటిక ఆక్రమణ లకు గురైంది. 7 ఎకరాలు వున్న స్మశానవాటిక ఇప్పుడు 2.5 ఏకరాలకు చేరింది. స్మశానవాటిక చుట్టు ప్రహరీ గోడ నిర్మాణం లేదు. ప్రభుత్వం నుంచి వచ్చే ఎస్సి నిధులు ఏమైపోతున్నాయి . ఎన్ని ఎళ్ళు గడిన మా బతుకులు ఇంతేనా? వల్లూరి చక్రవర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. తక్షణంగా స్మశాన వాటికలో ఆక్రమణలు తొలగించాలన్నారు.

ఎన్‌సిపి స్టేట్ కన్వీనర్‌గా జమీల్ అహ్మద్

ప్రజాశక్తి-ఉయ్యూరు : నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సిపి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ గా జమీల్ అహ్మద్ భేగ్ నియమితులయ్యారు. ఈమేరకు నియామక ఉత్తర్వులు ఎన్సిపి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్ పటేల్ తపాలా సందేశం ద్వారా పంపించారని జమీల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కన్వీనర్‌గా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.

కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని శ్రీ శ్రీనివాస గ్రావిటీ జూనియర్ కళాశాల ప్రెషర్స్ డే - 2024 వేడుకలు శుక్రవారం నగరంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినీ, విద్యార్థులచే ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ, తెలుగు, సినీ, పాశ్చాత్య గీతాలతో విద్యార్థులు సందడి చేశారు. అంతకుముందు కళాశాలలో ఈ విద్యా సంవత్సరంలో జెఇఇ, ఇంటర్, ప్రతిష్టాత్మకమైన నీట్ పరీక్షలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులను కళాశాల చైర్మన్ పరుచూరి శ్రీనివాసరావు, డైరెక్టర్ పరుచూరి నీలిమ సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. కష్టపడి, ప్రణాళికా బద్ధంగా చదివితే ప్రతి విద్యార్థి తప్పకుండా విజయం సాధిస్తారని అందుకు నిదర్శనమే శ్రీ శ్రీనివాస గ్రావిటీ విద్యార్థులు నీట్, ఐఐటి, జెఇఇ వంటి ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి పరీక్షల్లో ప్రతి ఏటా ర్యాంకులు సాధిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఘనంగా సత్కరించారు.

ట్రిపుల్ ఐటికి విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ట్రిపుల్ ఐటికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, రంగాపురం విద్యార్థులు నలుగురు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తబిత తెలిపారు. ఎస్ సిరి - నూజివీడు, పి.ప్రణ్వి - శ్రీకాకుళం, ఎస్.స్నూపి - ఒంగోలు, సిహెచ్.వర్షిణి - ఒంగోలు సీట్లు సాధించి తమ పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారని తెలిపారు. ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. నాగులూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని పేటేటి లావణ్య - ఒంగోలు, ఆదర్శ పాఠశాలకు చెందిన చిమట దయామణి - ఒంగోలులో సీటు పొందారు. ఇన్ని సీట్లు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారికి రావడం ఎంతో ఆనందంగా ఉందని మండల విద్యాశాఖాధికారి రమేష్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వసతులను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.


బ్యాంకు శాఖ ప్రారంభిస్తున్న దృశ్యం

కనకమహాలక్ష్మి కో ఆపరేటివ్ బ్యాంకు ప్రారంభం

విజయవాడ : కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు 30వ శాఖ పల్నాడు జిల్లా చిలకలూరి పేటలో శుక్రవారం ప్రారంభమైనట్లు ముఖ్య కార్యనిర్వహణాధికారి కె.శ్యామి కిషోర్ తెలిపారు. నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, చిలకలూరిపేట ఎంఎల్‌ఎ ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యఅతిథులుగా పాల్గొని శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా ప్రజలకు, వ్యాపారులకు సహకార బ్యాంకుల అవసరం ఎంతైనా ఉందని, బ్యాంకు ఈ ప్రాంతంలో ప్రారంభించడం సంతోషమని అన్నారు. బ్యాంకు ఛైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు మాట్లాడుతూ బ్యాంకు ఇటీవలే 25 సంవత్సరాల రజతోత్సవ వేడుకలను నిర్వహించుకుం దన్నారు. బ్యాంకు వైస్ ఛైర్మన్ గోలి రామకృష్ణ మాట్లాడుతూ కోఆపరేటివ్ బ్యాంకింగ్ రంగంలోనే సాంకేతికంగా కోర్ బ్యాంకింగ్ సిస్టమ్లో ఖాతాదారులకు వినూత్న రీతిలో సత్వర సేవలందించడమే బ్యాంకు ప్రత్యేకతని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్యాంకు పాలకవర్గం సభ్యులు, ముఖ్యకార్యనిర్వాహణాధికారి కె.శ్యామి కిషోర్, ఇతర సిబ్బంది, శాఖ మేనేజరు బాలకృష్ణ పాల్గొన్నారు.

19 నుండి శాకంబరీ ఉత్సవాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : చిట్టినగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి వారి దేవస్థానంలో ఆషాడ మాసం సందర్భంగా. ఈనెల 19వ తేదీ ఆషాడమాసం శుద్ధ త్రయోదశి శుక్రవారం నుండి శుద్ధ పౌర్ణమి 21వ తేదీ ఆదివారం వరకు శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో శాకంబరీ ఉత్సవాలు నిర్వహించ నున్నట్లు దేవస్థాన కమిటీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

చెస్ టోర్నమెంట్ ప్రారంభం


చెస్ ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : స్పార్క్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో రెండో ఇంటర్నేషనల్ బిలో 1800 ఫిడే రేటింగ్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ -2024 విజయవంతంగా గురువారం ఆహ్వానం కళ్యాణ మండపంలో ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్‌ఎ బోడె ప్రసాద్, దనేకుల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మేనేజింగ్ డైరెక్టర్ రవికుమార్, అతిథులుగా హాజరై మొదటి ఎత్తు వేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. స్పార్క్ చెస్ అకాడమీ ఆర్గనైజర్‌గా ధనేకుల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ వారు స్పాన్సర్‌గా ది విజయవాడ చెస్ అసోసియేషన్, ఆంధ్ర చెస్ అసోసియన్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ మూడు రోజుల క్లాసికల్ ఈవెంట్‌లో ప్రపంచవ్యాప్తంగా నాలుగు దేశాలు పాల్గొన్నాయని ఉదయ్ కుమార్ తెలిపారు. భారతదేశంలో నుంచే కాకుండా కెన్యా పాకిస్తాన్, అమెరికా నుంచి కూడా క్రీడాకారులు ఈ టోర్నమెంట్లో మొత్తంగా 616 మంది క్రీడాకారులు పాల్గొన్నారని టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్, ఇంటర్నేషనల్ ఆర్బిటర్ అమ్మినేని ఉదయ్ కుమార్ నాయుడు తెలిపారు.

ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రావాలి

ప్రజాశక్తి - వత్సవాయి : ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు నిధులు విడుదల చేయాలని కెవిపిఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో సొంత డబ్బుతో నిర్మించుకునే స్థితిలో లేక అర్థంతరంగా ఆపేశారని తెలిపారు. ఇప్పటికే పునాదులు వేసేందుకు అప్పులు తెచ్చి వడ్డీలు చెల్లించకలేక అప్పుల్లో మునిగిపోయారని వాపోయారు. ఈ సమస్య పరిష్కారానికి పోరాటాలే మార్గమని తెలిపారు. గ్రామాల్లో కెవిపిఎస్ పోరాట కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో కెవిపిఎస్ మండల ఉపాధ్యక్షులు పాము ప్రభాకర్, సహాయ కార్యదర్శి యేసుపోగు ప్రభుదాసు, సభ్యులు మోదుగు శివయ్య, రాయల వెంకట్, పాము ఏసోబు, కె బెంజ మెన్, జి.నరసింహారావు తదితరులు హాజరయ్యారు.


మాట్లాడుతున్న నటరాజ్

నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ

విజయవాడ : రైతు జన క్షేమమే ధ్యేయంగా నూతన ఉత్పత్తులు తీసుకొస్తున్నట్లు భారతీయ బహుళజాతి సంస్థ క్రిషి రసాయన ఎక్స్‌పోర్ట్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు అన్నారు. అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలతో రూపొందించబడిన 'క్రిఫాస్ గోల్డ్', 'క్రిల్', 'క్రి క్రియేట్', 'కౌగర్', "కాక్సి55" లు అనే నూతన ఉత్పాదనలను విజయవాడలోని మినర్వా గ్రాండ్ హోటల్‌లో పంపిణీదారుల సమక్షంలో ఆవిష్కరించారు. కంపెనీ ప్రెసిడెంట్ (సేల్స్, మార్కెటింగ్) యన్.ఈశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ ఎ.ఆంజనేయులు, ఫీల్డ్ మార్కెటింగ్ మేనేజర్ సిహెచ్.రాజేశ్వరరావు గారు తదితరులు పాల్గొన్నారు. ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 10 మంది ఉద్యోగులతో మొదలు పెట్టిన సంస్థ ఇప్పుడు 10వేల కంటే ఎక్కువ ఛానెల్ భాగస్వాములతో నడుస్తోందన్నారు. భారతదేశమంతటా 1400 మందిని నియమించినట్లు తెలిపారు. 14 పేటెంట్ పొందిన ఆవిష్కరణలతో సహా 142 అధిక-నాణ్యత ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తుందన్నారు. ఐదు దశాబ్దాలలో 250 కోట్ల వ్యాపారంతో భారతదేశంలో 5వ స్థానంలో ఉండి రాబోయే నాలుగు సంవత్సరాలలో మరికొన్ని నూతన ఉత్పాదనలతో పంట దిగుబడిని పెంచే ఉద్దేశంతో 1 బిలియన్ వ్యాపార లక్ష్యంగా అడుగులు వేస్తున సంస్థ అని తెలిపారు. జనరల్ మేనేజర్ ఎ.ఆంజనేయులు, ఫీల్డ్ మార్కెటింగ్ మేనేజర్ సిహెచ్.రాజేశ్వరరావు మాట్లాడారు. పత్తి, మిర్చి, వరిలో వచ్చు రసం పీల్చు, గొంగలి పురుగుల నివారణకు, అధిక దిగుబడులకు తోడ్పడుతాయన్నారు. 'కాక్సి 55' అను శిలీంధ్రనాశిని (తెగుళ్ళ మందు) ప్రత్తి, మిర్చి, కాయగూరలు, ఉద్యాన పంటలలో వచ్చు కాయకుళ్ళు, వేరుకుళ్ళు తెగుళ్ళను సమర్ధవంతంగా అరికడుతుందని వివరించారు.



నూతన విద్యా విధానంతో విస్తృత అవకాశాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానంలో విద్యార్థి విస్తతమైన అవకాశాలను పొందవచ్చని నాగాలాండ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు ఆచార్య దీపక్‌సిన్హా అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నూతన విద్యా విధానంలో క్రెడిట్ ఫ్రేమ్ వర్క్ అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన ఆచార్య దీపక్‌సిన్హా మాట్లాడుతూ కొత్తగా ప్రవేశ పెట్టిన విద్యావిధానం ద్వారా పలు నూతన అంశాలను ముందుకు తీసుకురావటం జరిగిందన్నారు. విజ్ఞానంతో పాటుగా ఉపాధి అవకాశాలను పెంపొందించే లక్ష్యంతో నూతన విద్యావిధానం కొనసాగుతుందన్నారు. అందులో క్రెడిట్ సిస్టమ్ ద్వారా విద్యార్థులు మరింత సాధన చేసేందుకు మెరుగుపరిచే అనేక అంశాలను ఆయన వివరించారు. పెన్‌స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఆచార్యులు ఆచార్య అరుణ్ కే శర్మ ఔషధ పరిశ్రమలో నూతన సవాళ్లు, అవకాశాలను గురించి ప్రసంగించారు. రసాయనశాస్త్ర విద్యార్థులు తమతమ రంగాల్లో నూతనంగా వస్తున్న పరిశోధనలు, ఆవిష్కరణలపై దష్టి పెట్టాలన్నారు. వాటిపై పట్టు సాధించాలన్నారు. ఔషధ రంగంలో అనేక అవకాశాలు యువత కోసం ఎదురు చూస్తున్నాయన్నారు.

విద్యార్థికి పురస్కారం

ప్రజా శక్తి- నందిగామ : నంది గామ కాకాని వెంకట రత్నం కళాశాల ఎన్సిసి విభా గానికి చెందిన క్యాడేట్ జీ నాగ పవన్ కుమార్ (ఫైనల్ బిఎ) ఈ నెల 1 నుండి 10వ తేదీ వరకు అనంతపురంలో జరిగిన తాల్ సైనిక్ ట్రైనింగ్ క్యాంప్ ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్‌లో ఏపీ అండ్ తెలంగాణ డైరెక్టరేట్‌లోని కాకినాడ గ్రూప్ తరపున అబిస్టికల్ ట్రైనింగ్ ఈవెంట్‌లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించాడు. మొత్తం తొమ్మిది గ్రూపులు పోటీపడిన ఈ విభాగంలో కాకాని విద్యార్థి సిల్వర్ మెడల్ సాధించడం విశేషం. ఈ సందర్భంగా కళాశాల పాలకవర్గ అధ్యక్షులు యర్రం రెడ్డి బాబురావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాయప్ప, ఎన్‌సిసి విభాగం ఆఫీసర్ లెఫ్ట్‌నెంట్ డాక్టర్ పులి రజనీకాంత్, ఎన్‌సిసి క్యాడేట్స్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది నాగ పవన్ కుమార్‌ను అభినందించారు.





కీర్తిలాల్స్‌కు అవార్డులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సాటిలేని హస్తకళా నైపుణ్యానికి, కాలాతీత శోభకీ మారుపేరుగా నిలిచే కీర్తిలాల్స్, జ్యువెలరీకి ఎమినెన్స్ అవార్డ్స్ (జెఇఎ) 2024 లభించిందని సంస్థ డైరెక్టర్ సూరజ్ శాంత కుమార్ తెలిపారు. ఎం.జీ.రోడ్డులో గల షోరూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆభరణాల రూపకల్పనలో నవీకరణ, సృజనాత్మకత, శ్రేష్టతపట్ల ఉన్న నిబద్ధతకుగానూ ఈ అవార్డులు గుర్తింపుగా నిలుస్తాయన్నారు. కీర్తిలాల్స్ సాధించిన ఈ విజయం, సాంప్రదాయం, ఆధునికతల మేలు కలయికతో విశిష్టమైన ఆభరణాలని రూపుదిద్దడంలో ప్రత్యేకతని ఎత్తిచూపుతుందన్నారు. మనసు దోచుకునే శ్రేష్టమైన నగల్ని రూపుదిద్దడానికి సాంప్రదాయ హస్తకళా నైపుణ్యాన్ని, సమకాలీన డిజైన్లతో మేళవించి కీర్తిలాల్స్ ఎప్పుడూ పరిశ్రమలో సరికొత్త ప్రమాణాల్ని నెలకొల్పడాన్ని కొనసాగిస్తూనే ఉందన్నారు. సున్నితమైన, అతిచక్కటి ఆభరణాల విషయంలో తన సారథ్యస్థానాన్ని మరోసారి దృఢపరుచుకుంటూ పరిశ్రమ సారథిగా కీర్తిలాల్స్ తన స్థానాన్ని పదిలపరుచుకుందని తెలిపారు.

'డార్లింగ్ వై దిస్ కొలవెరి' చిత్ర యూనిట్ సందడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ నగరంలో డార్లింగ్ వై దిస్ కొలవరి చిత్ర యూనిట్ సందడి చేసింది. ఈనెల 19న చిత్రం విడుదలను పురస్కరించుకొని ప్రమోషన్‌లో భాగంగా బందర్ రోడ్డులోని ఒక హోటల్లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. సమావేశంలో హీరో ప్రియదర్శి మాట్లాడుతూ దర్శకుడు అశ్విన్ రామ్ చెప్పిన కథ విన్న వెంటనే చిత్రంలో హీరోగా నటించడానికి ఒప్పుకున్నట్లు తెలిపారు. భార్యాభర్తల మధ్య జరిగే గొడవను దర్శకుడు ఒక వినోదాత్మక చిత్రంగా మలిచారని తెలిపారు. కుటుంబ సమేతంగా ఈ చిత్రాన్ని చూడవచ్చని, ఏ విధమైన అసభ్యకరమైన సన్నివేశాలు చిత్రంలో ఉండవని స్పష్టం చేశారు. హీరోయిన్ నభ నటేష్ నటించిన ఆనంది పాత్ర ప్రేక్షకులకు కచ్చితంగా ఆకట్టుకుంటుందని తెలిపారు. ఈ నెల 19న చిత్రం విడుదలవుతుందని ప్రేక్షకులు ఈ చిత్రాన్ని వీక్షించి తమను ఆదరించాలని ఆయన కోరారు. ప్రముఖ దర్శకుడు ఇంద్రకంటి మోహనకృష్ణ దర్శకత్వంలో నటించిన చిత్రం కూడా త్వరలో విడుదల కానుందని ఆయన వివరించారు. అనంతరం హీరోయిన్ నభ నటేష్ మాట్లాడుతూ ఈ చిత్రంలో తాను మతిమరుపు పాత్రలో నటించడంతోపాటు గయ్యాళి భార్యగా హీరో ప్రియదర్శిని ఆట పట్టించే సన్నివేశాలు ప్రేక్షకులను అలరిస్తాయని పేర్కొన్నారు.



తదనంతరం దర్శకుడు అశ్విన్‌రామ్ మాట్లాడుతూ తాను తమిళ్లో నిర్మించిన రెండు చిత్రాలు విజయవంతం అయ్యాయని తెలుగులో మొట్టమొదటిసారిగా హీరో ప్రియదర్శితో ఈ చిత్రాన్ని నిర్మించినట్లు చెప్పారు. ఈ చిత్రం తప్పక విజయవంతం అవుతుందని ఆయన ఆకాంక్షించారు. విలేకరుల సమావేశంలో హాస్యనటులు కృష్ణ తేజ విష్ణు పాల్గొన్నారు.